సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం

# హరిత హైడ్రోజన్



సూర్య
www.suryaa.com

11.5.2025

ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి

**రైల్వే శాఖ ప్రయాణికులకు షాకింగ్ న్యూస్ తెలిపింది. ఇకపై వెయిటింగ్ లిస్ట్ టికెట్తో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణిస్తే భారీ జరిమానా విధిస్తారు. అంతేకాదు, మిమ్మల్ని రైలు నుంచి దించేసే అధికారం కూడా టీటీఈకి ఉంటుందని రైల్వే ప్రకటించినట్టు సామాజిక మాద్యమాలలో కనిపిస్తోంది. మీరేమంటారు.**


**దివ్వెల మాధురి, పలాస**

అవును మాధురిగారూ కన్ఫర్మ్ టికెట్ ఉన్నవారికే రిజర్వ్ బోగీల్లో ప్రయాణించే అవకాశం ఉంటుందని రైల్వే స్పష్టం చేసింది. ఈ రూల్ మే 1, 2025 నుంచి అమల్లోకి వస్తుంది. టికెట్ కన్ఫార్మ్ అయిన వారికి ఇబ్బంది కలగించకుండా ఉండటం కోసమే రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులు సౌకర్యార్థం రైల్వే శాఖ ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. తాజాగా వెయిటింగ్ టికెట్లకు సంబంధించి రైల్వే శాఖ సరికొత్త నిర్ణయం తీసుకుంది. ఇది ప్రయాణికులకు ఒకలాంటి షాకింగ్ విషయమే అని చెప్పవచ్చు. ఈ కొత్త రూల్ అమల్లోకి వస్తే.. జరిమానా మాత్రమే కాక.. ప్రయాణికులను రైలు నుంచి దింపేసేందుకు కూడా అధికారులకు అనుమతి లభించింది. ఇంతకు రైల్వే శాఖ తీసుకున్న ఆ కొత్త రూల్ ప్రకారం భారత రైల్వే శాఖ.. ప్రయాణికులకు కీలక అలర్ట్ జారీ చేసింది. ఇకపై వెయిటింగ్ లిస్ట్ టికెట్‌తో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణిస్తే భారీ జరిమానా విధించడమే కాక.. ఏకంగా రైలు నుంచి దింపేయడం జరుగుతుందని రైల్వే ప్రకటించింది. టికెట్ కన్ఫార్మ్ చేసుకున్న ప్రయాణికుల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. దీని వల్ల టికెట్ కన్ఫామ్ అయిన ప్రయాణికలు సౌకర్యవంతంగా ప్రయాణం చేసేందుకు అకాశం లభించనుంది. ఇప్పటికీ కొందరు రైలు ప్రయాణికులు టికెట్ కన్ఫార్మ్ కాకపోయినప్పటికీ వెయిటింగ్ టికెట్‌తో రిజర్వ్ కోచ్‌ల్లో ప్రయాణం చేస్తుంటారు. టికెట్ బుక్ చేసుకున్నారు కాబట్టి వెయిటింగ్ టికెట్‌కు కూడా ఎంతో కొంత చట్టబద్ధత ఉంటుందనే నమ్మకం వీరిది. టీటీ వచ్చి టికెట్ చెక్ చేసినప్పుడు..వెయిటింగ్ టికెట్ చూపించి.. ఆ తర్వాత ఎంతో కొంత జరిమానా చెల్లించి.. రిజర్వ్ బోగిల్లో దర్జాగా ప్రయాణం చేస్తుంటారు.రైల్వే తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం ఇకపై ప్రయాణికులు వెయింటిగ్ టికెట్తో ఇలా రిజర్వ్ బోగిల్లో ప్రయాణించడం కుదరదు. టికెట్ కన్ఫార్మ్ కాకుండా ప్రయాణం చేస్తే ఫుల్ టికెట్ ధరతో పాటుగా ఫైన్ కట్టాల్సి ఉంటుంది. అలాంటి ప్రయాణికులను రైలు నుంచి దించేసే అధికారం ట్రైన్ టికెట్ ఎగ్జామినర్కు (టీటీఈ) ఉంది.అంతేకాకుండా కన్ఫర్మ్ టికెట్ లేకుండా ఏసీ, స్లీపర్ బోగీల్లో ప్రయాణిస్తే స్లీపర్కి 250 రూ., ఏసీకి 440 రూ. జరిమానాతో పాటుగా.. వారు అప్పటి వరకు ప్రయాణించిన దూరానికి ఛార్జీలు చెల్లించాలి. మే 1, 2025 నుంచి రైల్వే తీసుకున్న ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అంటే ఇకపై రిజర్వ్ సీట్లలో ప్రయాణించే అర్హత కన్ఫర్మ్డ్ టికెట్స్ ఉన్న ప్రయాణికులకు మాత్రమే ఉంటుంది. కాదని ప్రయాణాలు చేస్తే.. నిర్దాక్షిణ్యంగా దింపేస్తారు. అలాగే కొన్ని రోజుల క్రితం తత్కాల్ టికెట్ల బుగింగ్ టైమింగ్ మారినట్లు కొన్ని రోజుల క్రితం జోరుగా ప్రచారం వాస్తవం కాదని రైల్వే శాఖ తెలిపిందన్నది మరో విషయం గమనించదగ్గదే.

**జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించడంపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్య పరిష్కారం కాదని స్పష్టం చేస్తూ, సంయమనం పాటించాలని కోరారు. శాంతియుత చర్చలకు ఐరాస మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అసలు శాంతి చర్చలు జరిగే పరిస్థితి ఉందా? అన్నది నా అనుమానం. మీరేమంటారు సర్.**


**పట్నాన రాజశేఖర్, సింగపూర్**

అవును రాజుగారూ... జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య నెలకున్న పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఆందోళన అర్థవంతమైనదే... ఇరు దేశాల సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని, ఇటీవలి సంవత్సరాల్లో ఇవే అత్యధిక ఉద్రిక్తతలు నేపథ్యంలో శాంతి చర్చలు ఎంతవరకు ముందుకు సాగుతాయన్నది అయితే, సమస్యకు సైనిక చర్య పరిష్కారం కాదన్నది సమితి అభిప్రాయం ఏప్రిల్ 22న పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తునే 'పౌరులపై దాడులు పూర్తిగా అంగీకారయోగ్యం కావు. బాధ్యులను న్యాయబద్ధంగా, విశ్వసనీయమైన విధానంలో శిక్షించాలి' అని సమితి కార్యదర్శి ప్రకటన చేసిన విషయం తెలిసిందే. భారత్, పాకిస్థాన్లను ఉద్దేశించిన విడుదల చేసిన ప్రకటనలో 'సంమయనం పాటిస్తూ మళ్లీ ప్రతీకార చర్యల వైపు వెళ్లకుండా జాగ్రత్తగా వ్యవహరించండి' అని గుటెర్రెస్ విజ్ఞప్తి చేశారు. 'ఇరు దేశాల మధ్య సంబంధాలు ఇలా క్షీణించడం నాకు ఎంతో బాధ కలిగిస్తోంది' ఆయన అన్నారు. అంతేకాదు, శాంతి కోసం జరిగే ఎలాంటి ప్రయత్నానికైనా ఐక్యరాజ్యసమితి మద్దతు ఇస్తుందన్న హామీ ఇచ్చారు. 'ఉద్రిక్తతలను తగ్గించి.. చర్చలకు దారితీసే శాంతియుత మార్గాలను మేం ప్రోత్సహిస్తాం. ఇందుకు ఐక్యరాజ్యసమితి సిద్ధంగా ఉంది' అని తెలిపారు.ఇదిలా ఉండగా.. పహల్గామ్ దాడితో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు మే 7న 'మాక్ డ్రిల్స్' నిర్వహించాలని ఆదేశించింది. వైమానిక దాడుల సమయంలో సైరన్ల వ్యవస్థ పనితీరు, పౌరులకు సివిల్ డిఫెన్స్ శిక్షణ, అత్యవసర సమయంలో ఎలా రక్షించుకోవాలో ప్రాథమిక అవగాహన, తక్షణ లౌకౌట్ చర్యలు, కీలక స్థావరాలు, పరిశ్రమలు కనిపించకుండా చేయడం వంటివి ఇందులో ఉంటాయి.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్పై భారత్ ప్రతీకార దాడులు చేసే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు నెలకొన్న వేళ.. కేంద్ర హోంశాఖ ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. భారత్ దాడులకు పాక్ ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నట్లు అర్థం అవుతోంది. ఒకవేళ పాక్ దాడి చేస్తే ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై అందర్నీ సన్నద్ధం చేసే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపింది.భారత్ తమపై ఏక్షణమైనా ప్రతీకార దాడి చేయొచ్చని, తాము అణ్వాయుధాలను సిద్ధం చేసుకున్నామని పాకిస్థాన్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. మరేం జరగగనుందో చూడాలి.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

# దృఢసంకల్ప నేత జలగం వెంగళరావు



లెజెండ్

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో జలగం వెంగళరావు ఒక ప్రముఖ వ్యక్తి. దృఢమైన పరిపాలన ఆయన సొంతం. అభివృద్ధి కార్యక్రమాలు ఆయన మార్క్. కొన్ని వివాదాస్పద నిర్ణయాలతో ఆయన పేరు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.ఎమర్జెన్సీ చీకటి రోజులను ఆయన విజయాలకు సోపానాలుగా సమర్ధవంతంగా ఉపయోగించుకున్నారు.ఆయన 1921లో శ్రీకాకుళం జిల్లా 'రాజాం'లో జన్మించిన వెంగళరావు, బయ్యన్నగూడెం వెలమ సామాజిక వర్గానికి చెందినవారు. యుక్త వయసు లోనే నిజాం శాసనానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొని, తెలంగాణ ప్రాంతంలో అన్యాయపు భూమి విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఈ అనుభవం ఆయన రాజకీయ జీవితానికి బలమైన పునాది వేసింది. ప్రముఖ కవి దాశరథి ఆయనకు సన్నిహిత మిత్రుడు. ఒకే జైల్లో ఖైదీలుగా గడిపారు. వెంగళరావు రాజకీయ ప్రస్థానం 1952లో స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడంతో మొదలైంది. అయినప్పటికీ, ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, 1952 నుంచి 1962 వరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందించారు. 1962లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యుడిగా గెలిచారు. 1969-71 మధ్య కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో హోం మంత్రిగా, 1972-73లో పి.వి. నరసింహారావు మంత్రివర్గంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. 1973లో జై ఆంధ్ర ఉద్యమం నేపథ్యంలో రాష్ట్రపతి పాలన ఎత్తివేయబడిన తర్వాత, ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎంపికయ్యారు. 1973 డిసెంబర్ 10 నుంచి 1978 మార్చి 6 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు.వెంగళరావు హయాంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి గణనీయమైన పురోగతిని సాధించింది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ పూర్తిచేయడం ద్వారా ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యం మెరుగైంది. వ్యవసాయ ఉత్పాదకత బాగా పెరిగింది. ఈ ప్రాజెక్ట్ రైతుల జీవనోపాధికి ఊతమిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా, వెంగళరావు పరిపాలన తెలుగు సాంస్కృతిక పునరుజ్జీవనానికి కూడా దోహదపడింది. 1975లో హైదరాబాద్లో నిర్వహించిన మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు రాష్ట్రంలో ఐక్యత, సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేశాయి. ఈ సభలు, ప్రత్యేక తెలంగాణ, జై ఆంధ్ర ఉద్యమాల తర్వాత రాష్ట్రంలో ఐక్యతను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించాయి. 1975ని తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా ప్రకటించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.విద్యా రంగ అభివృద్ధికి వెంగళరావు విశేషంగా కృషి చేశారు. తెలంగాణలో కాకతీయ విశ్వవిద్యాలయం, కోస్తా ఆంధ్రలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, రాయలసీమలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్థాపించి రాష్ట్రంలో ఉన్నత విద్యకు బలమైన పునాది వేశారు. ఈ విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు స్థానికంగా నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చాయి. ఎన్జీఓలకు ఉన్నత స్కేళ్ళను ఇచ్చారు.అనేక ఎన్జీవో భవనాలను ఉద్యోగులకు కేటాయించిన తొలి ముఖ్యమంత్రి ఆయన. అయితే, వెంగళరావు పరిపాలన నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేయడంలో తీసుకున్న కఠిన చర్యలకు ఎక్కువగా గుర్తుండిపోయింది. నక్సలైట్ కార్యకలాపాలను నియంత్రించడానికి ఆయన ఉక్కుపాదం మోపారు.అనేక ఎన్ కౌంటర్ లు జరిగాయి. ఇది దేశవ్యాప్తంగా ఆయనకు గుర్తింపు తెచ్చినప్పటికీ, అనేక విమర్శలకూ దారితీసింది.వెంగళరావు పరిపాలనపై వచ్చిన విమర్శలు ప్రధానంగా రెండు అంశాల చుట్టూ తిరిగాయి. మొదటిది, నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేయడంలో ఆయన తీసుకున్న కఠిన చర్యలు. పౌర హక్కుల సంఘాలు, వామపక్ష నాయకులు ఈ చర్యలను గట్టిగా విమర్శించారు.వారిని జేళ్ళపాలు చేశారు. అనేక ఎన్కౌంటర్లు, అరెస్టులు మానవ హక్కుల ఉల్లంఘనలకు దారితీశాయని లెక్కలేనన్ని ఆరోపణలు వచ్చాయి. రెండవది, ఆయన పరిపాలనలో కొన్ని విభాగాల మధ్య అసమానతలు కొనసాగాయని, ప్రత్యేకించి తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి అంత సమతుల్యంగా జరగలేదని విమర్శలు వచ్చాయి.ఖమ్మంలో తొలి ఆమరణ దీక్షకు కూర్చున్న రవీంద్రనాథ్ ను బలవంతంగా అర్ధరాత్రి అరెస్టు చేయించి బలమైన తెలంగాణ ఉద్యమాన్ని అణచి వేయడానికి హోం మంత్రి గా తన పదవిని ఉపయోగించుకున్నారు. ఈ విమర్శలు ఆయన హయాంలో రాజకీయ ఉద్రిక్తతలను మరింత పెంచాయి.వెంగళరావు వ్యక్తిత్వం ఒక వైపు దృఢసంకల్పం, మరోవైపు సాంస్కృతిక సున్నితత్వం కలిగిన సమ్మిశ్ర రూపంగా కనిపిస్తుంది. ఆయన నిర్ణయాలు తీసుకునే విషయంలో ధైర్యంగా, స్పష్టంగా ఉండేవారు. నక్సలైట్ ఉద్యమాన్ని ఎదుర్కొన్న తీరు, అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసిన విధానం ఆయన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం. అదే సమయంలో, తెలుగు సాంస్కృతిక సంవత్సరం, తొలి "ప్రపంచ తెలుగు మహాసభల" వంటి కార్యక్రమాల ద్వారా ఆయన సాంస్కృతిక వారసత్వం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. అయితే, విమర్శలను ఎదుర్కొనే విషయంలో ఆయన కొంత రాజీ పడని స్వభావం కొన్నిసార్లు వివాదాలకు దారితీసింది.మొత్తంగా, జలగం వెంగళరావు ఒక బలమైన నాయకుడు, అభివృద్ధి కార్యకర్త, సాంస్కృతిక పోషకుడు. ఆయన హయాంలో ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందడుగు వేశాయి. అయితే, నక్సలైట్ అణచివేత, ప్రాంతీయ అసమానతలపై వచ్చిన విమర్శలు ఆయన వారసత్వంపై మచ్చగా మిగిలాయి. ఆయన వ్యక్తిత్వం దృఢత, సాంస్కృతిక గౌరవం, రాజకీయ ధైర్యం కలబోసిన అరుదైన సమ్మేళనం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆయన స్థానం ఒక సంక్లిష్టమైన, అయినా ప్రభావవంతమైన నాయకుడిగా ఎప్పటికీ గుర్తుండి పోతుంది.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

ఈవారం ఆర్థిక వ్యవవస్థపై ప్రచురించిన ప్రత్యేక కథనం చాలా బాగుంది. . ధన్యవాదాలు , తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**– లింగమనేని రాజేష్, అనపర్తి**

**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**

**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

సాహిత్యం

## యుద్ధ 'నానీ'లు

చంపడం
మా ఉద్దేశ్యం కాదు
కానీజి
ప్రతీకారం
తీర్చుకోవడం మా
కర్తవ్యం.
నుదిటిన
సింధూరం నువ్వు
తుడిచేస్తేనేం
వీరుల
రక్తంతో వీర తిలకం
దిద్దుతాము.
భారతం
నేర్పలేదా?
స్త్రీ తలచుకుంటే
మరో కురుక్షేత్రమని.
సైనికాజిరక్తం
చిందిందని బాధపడకు
అదే
భరత మాతకు
సింధూరం.
ప్రత్యక్షంగా
పోరాడు
మా వీరుల
ప్రతాపం ఏంటో
తెలుస్తుంది.
ఎంత కాలం
దొంగ దెబ్బ తీస్తావు?
మా ఎదురు దెబ్బ
రుచి చూడు.
ఆయుధం
ఉందని విర్ర వీగకు
నీ ఆయుధం
పవిత్ర యుద్ధం
చేయలేదు.
వెంట్రుకవాసిలో
ప్రమాదం తప్పిందనా?
తప్పించింది
మేమే.
మీరు
మనుషులు అయితే
మతం పేరిట
మారణకాండ
సృష్టించరు.
తల్లికి
బిడ్డలంటే ఎంత ప్రేమో
భరత మాతకి
వీరసైనికులు కూడా
అంతే.
వీరులపై
మీ ప్రతాపం క్షమిస్తాం
సామాన్యుల పై మీ
ప్రతాపం
తల తీస్తాం.
సామాన్యులజి
మీదకు గన్ లు ఎత్తకు
నీ బుల్లెట్లకు
చింతకాయలు రాలవు.
ఒకసారి హింసిస్తే
సరే
మళ్ళీ మళ్ళీ
తప్పదు తప్పులేదు ఈ
సింధూరం
పవిత్ర యుద్ధం పేరుతో
మోసమా!
అయితే కాచుకో
మా కురుక్షేత్ర యుద్ధం.
దేవుడు ఉన్నాడు
అనడం
తప్పా?
మరీజి
మీ దేవుడెందుకు
మాకు.

**కర్నె మల్లికార్జున్,**
**6303744239.**

## నీలాకాశపు చత్రం

నీలాకాశపు చత్రం క్రింద
నేల తల్లిని నమ్ముకుని జీవించే
నిజమైన శ్రమజీవి రైతు.
నమ్మకమనే మంత్రాన్ని జపిస్తూ
నడి సంద్రంలో నావ పయనంలా
నిరీక్షిస్తాడు మంచి ఫలితానికై.
నలుదిక్కులా నగ్నంగా కనిపించే ప్రకృతిని
నాటిన ప్రతి విత్తూ మొలకెత్తాలని
నిత్యం నీరాజనాలు పలుకుతాడు.

నాగరికత ముసుగులో
నాలుగుగోడల మధ్య బందీలయ్యే
నగరజీవిలా కాకుండా...
నిండు చూలాలులా ఉండే పంటపొలాలను,
నరుల నిజాయితీని శంకించకుండా
నేత్రాలతోనే రక్షించు కుంటాడు !
నెత్తుటిని శ్రమ' దానం' గా వినియోగిస్తూ
నట్టింటికి నవ ధాన్యాలు చేరుస్తాడు !

నమ్మకద్రోహపు విధానాలెన్ని వున్నా
నీరుకారిపోకుండా
నిత్యాన్న పథకాలకు
నైవేద్యం వడ్డిస్తాడు ప్రతి రైతు
నరుల ఆహారానికై.
నిజమైన నేస్తానికి
నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న కర్షకులకు
నమస్సుమాంజలులు.

**ఎ.సి.నాథ్.**
**9290434551.**

# తెలంగాణ ప్రతిబింబ జానపద కళారూపం - తుపాకి రాముడు/పిట్టల దొర

తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర.సమాజంలో మంచిని చెపుతూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకి జానపద కళారూపం. ఈ కళారూపాన్ని బుడిగె జంగాల వారు ప్రదర్శించేవారు. మొదటగా కుచిపూడి బాగవతుల వారు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించేవారు.

ఆనాటి తెలంగాణ సమాజంలో పగల్భాలు పలికేవారు తరచుగా తారసపడే రోజుల్లో అలాంటి కోతల రాయుళ్ళను ఎండగట్టి వారి నిజ స్వరూపాన్ని ఆనాటి సమాజానికి భహిర్గతంచేసేవారు. ఈ వేషం వేసే వారిని చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి కానీ వారు చెప్పే విషయాలను విని కొందరైన ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు సమాజంలో.చాల జానపద కళారూపాలలో హాస్యం పోషించాబడుతుంది. కవిత్వంలో కొంతైన బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించే వారు కూడా లేకపోలేదు.

అలాంటిది జానపద కళారూపాలలో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరి కథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలు ఉండేవి.

ఈ తుపాకి రాముడి జానపద కళారూపంలో వేషధరణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చరిత్రక నేపథ్యంగా చూసుకున్నా, సమాజ సంస్కృతి, సాంప్రదాయబద్దంగ చూసిన ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది.తుపాకి రాముని వేషం ధరించేవాడు ఖాకీరంగు పాత ప్యాంటు, ఆదే రంగు పాత చొక్కా, తలమీద ఇంగ్లీషు వాళ్ళు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకితో, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలి ప్యాంటు చివరను పైకి మడుస్తాడు. కొంతమంది వేషంలో చిరిగిన మేజోళ్ళు, పాత బూట్లు తొడుక్కుని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ పాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిల సమాజానికి కనిపిస్తాడు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో వీరు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకి రాముడు వేషం ధరించి సమాజంలో తనకంటు గొప్ప స్టానాన్ని ఏర్పరచుకున్న కారణంగ ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకి వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటయ్యింది. రాను రాను విభిన్నపాటాంతరాల సమన్వయంతో 'వెంకట'అనే పదం జారిపోయి తుపాకి రాముడుగా సమాజంలో వ్యవహారంయ్యింది. ఈ తుపాకి రాముడు జానపాద కళారుపం రూపం వైయుక్తిక కళారుపం ఒక్కరే ఈ జానపద కళారూపం ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకితో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ ఆందరినీ నవ్విస్తుంటాడు కాబట్టి క్రమంగా అతన్ని 'పిట్టల దొర'అని పిలవటం మొదలయింది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ది.

చరిత్రలో మన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక్షంగా నిజాంల పరిపాలనలో కొనసాగిన, సైన్య సహాకార ఒడంబడిక కారణంగా మరియు నిజాం సంస్థానంలో రాజకీయ వారసత్వాల కారణంగా మన తెలంగాణ ప్రాంతంలో ఫ్రెంచ్, బ్రిటీష్ వారు ఉన్నారు. వారు సంస్థానాదీసుల వ్యతిరేక పోరాటాలను అణచివేసేవారు. వారి దగ్గర ఉన్న ఫిరంగులు, తుపాకులు వారి వేషాధారణ అనేవి అప్పటి సమాజానికి చిత్రంగానే ఉండేది బహుశా వారి కారణంగా ఈ జానపద కళారూపం సమాజంలో వారి నియంత పరిపాలనను ప్రశ్నించేదిగా మొదలయి క్రమంగా రూపాంతరం చెంది ఉండవచ్చునని పరిశోదకుల మాట.

తుపాకి రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలు పెట్టి, దేశాన్ని పరిపాలించే రాజువద్ద ఉన్న మంత్రులను పరిచయవాక్యం చేసి, అందులో అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడనని, రాజు తన సలహా తీసుకోకుండ ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకుంటాడు. తాను గల్లా వసూలుకు బయలుదేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా(బంగాళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటు చేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న



బంగారాన్ని కుక్క ముట్టితే బావిలో పరవేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని తన వద్ద ఉన్న వరి రకాలను పేర్కొంటాడు. తన అత్త పెళ్ళి కోసం గల్లా వసూలు చేస్తున్నాని, దేశంలోని గొప్ప గొప్పవాళ్ళు తన అత్త పెళ్ళికి వస్తున్నారని. పెళ్ళి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నాని చెబుతాడు. కాబట్టి ఊళ్ళోవాళ్ళంతా వెంటనే ఇంటికి మానెడు, ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పుట్టించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగపాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు.

తుపాకి రాముడు వస్తు వస్తూనే యుద్ధ వాతావరణాన్ని వర్ణిస్తాడు. "చలోప్. చలోప్. ఫ్రెండియాం. యస్ యస్. పుస్ పుస్. నాట్ పూట్. రైట్ రైట్. జల్ది ఉటాయించాలె. ఇక్కడ జప్తి ఉటాయించాలె. గోలిడువాలె ఇక్కడ. గుండిడువాలె. సర్కార్ ఉక్కు దెచ్చినిపుడు. దండు వచ్చి ఆగితే దండుమీద్కి లడాయికి జేసిన్నంటే.... ఒక్కొక్క గుండిడ్సి పెట్టెఇప్పుడు. గుండువొయ్యి గుండ్లపల్లి చెరువుల వడ్తే నేనువోయి తుంగమడ్గుల పడ్డ. అంత పెద్ద లడాయి జేసిన్నంటె యిప్పుడు, నా భయాన్కి దండంతా దెంకపొయ్యింది." అంటూ తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు.

ప్రజలకుతానుకట్టించేబంగ్లాలగొప్పతనాన్నిఈవిధంగాతెలియజేస్తాడు: ఇక్కడఊరిబైటయిపుడు సర్కారిబంగ్లల్‌గట్టిసున్న. ఒక్కొక్కటిబంగ్లలంటె. పెద్దపెద్దబంగ్లలువడ్తుతున్నాయ్. వీడంత్రతాల బంగ్లలు. బంగ్లకొక్క లక్షరూపాయల కర్చైపోతున్నయ్. జద్దాల జిలేమాల్.... గాలివెడ్తెగలగల. వానవడ్తెజలజల....తుంగవివాసాలు...వరిగడ్డిదూలాలు. వంత్యాకు కప్పు, ఏపెవినిచ్చెన్లు, మీదికెల్లివానవడ్తవుంటె, బంగ్లాకిందికెల్లివాన నీల్లుపడిపోతున్నాయ్. అటువంటి గట్టి బంగ్లలు గట్టిపిస్తున్నయిపుడు...." అంటూ అపూర్వమైన, విచిత్రమైన బంగాళాల నిర్మాణాన్ని వివరించి, వినోదం కలిగిస్తాడు. బంగ్లావద్దయిచ్చేవిందు విశేషాలనుఇలా తెలుపుతాడు:

"బంగ్లకాడదావత్‌జెయ్యనింకెబియ్యంగొండవొయిన. చెరువులనానబొసినతూముకిందమంటబెట్టిన. పొట్టుపొలావ్‌జేసిన. తౌడుచాయ్‌జేసిపెట్టిన. చాలామందినిపిలువనంపినబంగ్లకాడికిబోజనాలకు. మొకంకడుక్కోనిరమ్మంటే, మొకంకడుక్కోకనే వొచ్చింద్రుబోజనాలకుబంగ్లకాడికి. వాండ్లకుఏమికూరగాయలువొండిపెట్నుఅనుకున్నావు మారాజ. ఆటువంటి కూరగాయలు మీరుగూడంగఎన్నడురుచిచూసిండరు మారాజ. అంతమంచికూరగాయలుజేపిచ్చిన. పొవ్వాకిత్తులఫాగుసేపిచ్చిన, గాంచునూనెతాలింపేసిన. ఒకసంచి ఉప్పుబోనిన, ఒకమిరపకాయేసిన మారాజ. ఒకబన్తయాపకాయదెచ్చిన. పచ్చిపులుసుపిసికిపెట్టినానువాండ్లకుపొట్టనిండఅన్నంతినాలంటనిజమ్మాకేమొఇస్తర్లెసిన, తుమ్మాకేమొ డొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురినడుమ ఒక్కమెతుకుఇర్సిపెట్టిన. పొట్టనిండడింటవుండరు. పొట్టమీదబట్టేసుకొనివచ్చింద్రు. బట్టెందుకంటెదిష్టితగులకుంట మారాజ. మిగిలిన అన్నమంత పెంట మీద పారేస్తవుంటె కుక్కలుగూడంగ దింటలేవు..." అంటూ కనీ వినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబగబా చెప్పుకుపోతాడు. ఈ విధంగా తుపాకిరాముని వేషం, పల్లెపజలకు ఆనందాన్ని,హాస్యాన్ని అందిస్తూ, జానవదకళలలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది.

**కర్నె మల్లికార్జున్, 6303744239**


సూర్య
www.suryaa.com
11.5.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ


### తెలివైన రాము




ఒక ఊరిలో రాము అనే ఒక చిన్న పిల్లవాడు ఉండేవాడు. రాముకి చెక్కతో బొమ్మలు చేయడం అంటే చాలా ఇష్టం, ముఖ్యంగా చిన్న చిన్న బళ్ళు తయారుచేయడం.
ఆ ఊరిలో ప్రతి సంవత్సరం పెద్ద జాతర జరిగేది. ఈసారి జాతరలో జరిగే బొమ్మల బళ్ళ పోటీలో గెలవాలని రాముకి చాలా ఆశగా ఉంది. దానికోసం ఒక మంచి బండిని తయారు చేయాలనుకున్నాడు.
బండి చేయడానికి కర్ర కొనడానికి సంతకు వెళ్ళాడు. అక్కడ రెండు రకాల కర్రలు కనిపించాయి. ఒకటి చూడటానికి మామూలుగా ఉంది, కానీ ధర తక్కువ. రెండోది చాలా గట్టిగా, నునుపుగా ఉంది, కానీ దాని ధర కొంచెం ఎక్కువ.
"తక్కువ ధర కర్ర తీసుకుంటే డబ్బులు మిగులుతాయి కదా?" అని రాము ఆలోచించాడు. కానీ వాళ్ళ ఊరిలో తాతయ్య అనే ఒక ముసలి వడ్రంగి ఉండేవాడు. ఆయన చాలా గట్టి, అందమైన చెక్క వస్తువులు చేసేవాడు. రాముకి ఆయన మాటలు గుర్తొచ్చాయి.
వెంటనే రాము తాతయ్య దగ్గరికి పరిగెత్తుకెళ్ళాడు. తన సందేహాన్ని తాతయ్యతో చెప్పాడు.
తాతయ్య నవ్వి, "రామూ!, చూడు బాబూ, మనం ఏదైనా పనిని సరైన పద్ధతిలో, మంచి వస్తువులతో చేస్తే, దానికి కొంచెం ఎక్కువ ఖర్చు అయినా, సమయం పట్టినా సరే... చివరకు వచ్చే ఫలితం చాలా బాగుంటుంది, మనకు సంతోషాన్ని ఇస్తుంది. తక్కువ ధర వస్తువులతో త్వరగా పని అయిపోవచ్చు, కానీ అది ఎక్కువ కాలం నిలవదు, మనకు నిజమైన సంతృప్తిని ఇవ్వదు. గుర్తుంచుకో, సరైన మార్గంలో పనులు చేయడం వల్ల, ఖర్చు ఎక్కువైనా సరే, నువ్వు ఎప్పటికీ పశ్చాత్తాప పడవు," అని చెప్పాడు.
తాతయ్య మాటలు రాముకి బాగా అర్థమయ్యాయి. అతను వెంటనే సంతకు వెళ్ళి, ఎక్కువ ధరైనా సరే, ఆ మంచి, గట్టి కర్రనే కొన్నాడు. ఇంటికి వచ్చి చాలా శ్రద్ధగా, నెమ్మదిగా, బండిని తయారుచేశాడు. బండి చాలా అందంగా, గట్టిగా తయారైంది.
జాతర రోజు వచ్చింది. రాము తన బండిని పోటీకి తీసుకెళ్ళాడు. అక్కడ చాలా రంగురంగుల బళ్ళు ఉన్నాయి. కానీ రాము బండిని చూసి అందరూ "ఆహా! ఎంత గట్టిగా, ఎంత చక్కగా ఉందో!" అని మెచ్చుకున్నారు. పోటీలో రాము బండికి 'అత్యంత నాణ్యమైన బండి' అని బహుమతి వచ్చింది.
రాముకి చాలా సంతోషం వేసింది. తాతయ్య చెప్పింది నిజమని తెలుసుకున్నాడు. మంచి కర్ర కొనడానికి కొంచెం ఎక్కువ ఖర్చు అయినా, దాన్ని శ్రద్ధగా తయారు చేయడానికి ఎక్కువ సమయం పట్టినా, చివరకు వచ్చిన ఫలితం చూసి రాము ఎంతో గర్వపడ్డాడు. సరైన దారిలో వెళ్ళడం ఎప్పుడూ మంచిదే అని రాము ఆ రోజు నేర్చుకున్నాడు.


**మండా వెంకట అప్పారావు**
**,(9347589272)**





Bonfire Night Spot the Difference

Can you spot the 5 differences?



## వేమన శతకం

**తన విరక్తి యనెడి దాసి చేతను జిక్కి**
**మిగిలి వెడలవేక మిణుకుచున్న**
**నరుడి కేడముక్తి వరలెడి చెప్పడీ**
**విశ్వదాభిరామ వినుర వేమ! || 2 ||**

సూర్య www.suryaa.com
11.5.2025

## మార్పు దిశలో బ్యాంకింగ్

# డిజిటల్ పేమెంట్ల బాటలో భారతదేశ మహిళాలోకం

## యూజర్ గ్రోత్ & అమెజాన్ పే సిఎంఓ డైరెక్టర్ అనూరాధా అగర్వాల్

**ంప్ర1. తదుపరి డిజిటల్ ఫైనాన్స్ అనుసరణ వెల్లువకు ఏ విధంగా భారతదేశపు తల్లులు రూపకల్పన చేస్తున్నారు?**



భారతదేశంలో డిజిటల్ ఫైనాన్స్ యవనిక చాలా వేగంగా మార్పు చెందుతూ వచ్చింది - మహిళలు, ప్రత్యేకించి తల్లులు, ఈ సరికొత్త వైఖరి మీద ప్రభావాన్ని చూపేవారిగా ఆవిర్భవిస్తున్నారు. అత్యవసరమైన వాటిని మేనేజ్ చేయటం మొదలుకుని, భారీ ఖర్చుల కోసం ప్లాన్ చేయటం వరకు, తమకు గల సాంప్రదాయ స్వరూపంలోని ఫైనాన్షియల్ పాత్రను వారు డిజిటల్ ప్రపంచంలోకి విస్తరింపజేశారు. పరిశ్రమ గణాంకాలను అనుసరించి, డిజిటల్ లావాదేవీలను జరుపుతున్న మహిళల శాతం, ఆర్థిక సంవత్సరం 14 నుండి పెరుగుతూ వస్తోంది. యుపిఐ సేవల కోసం అందుబాటులో ఉండగల 200 మిలియన్ల మహిళల మార్కెట్ పరిమాణం నేపథ్యంలో, అభివృద్ధికి అవకాశాలు గణనీయంగా ఉన్నాయి. నిజానికి ఇప్పుడు పురుషులు మరియు మహిళలు తమ తమ లావాదేవీల్లో 72% వరకు లావాదేవీల్లో డిజిటల్ చెల్లింపులను ఉపయోగిస్తున్నారని, హౌ అర్బన్ ఇండియా పేస్ (భారతదేశపు పట్టణ ప్రాంతాలు ఎలా చెల్లిస్తున్నాయి) అనే మా నివేదిక చెబుతోంది. ఇది స్త్రీపురుషుల మధ్య సమానత్వాన్ని సూచిస్తోంది.

అమెజాన్ పే ద్వారా, ఆఫ్‌లైన్ పేమెంట్లు, బిల్లుల చెల్లింపులు, మరియు సొమ్ము బదిలీల వంటి దైనందిన అవసరాల కోసం ఎక్కువగా %ఖూ×%ని ఉపయోగించటం జరుగుతోందని మేము గమనించటం జరిగింది. నిజానికి, మా యూజర్లలో, కిరాణా సామాగ్రులు, ఫ్యాషన్ మరియు సౌందర్యసాధనాలు, ప్రయాణాల కోసం బుకింగుల వంటి విభాగాలు గణనీయమైన %ఖూ×% లావాదేవీలు వాటాను కలిగి ఉ ఒడటాన్ని పరిశీలిస్తే, అత్యవసర సామాగ్రులు మరియు గృహావసర సంబంధిత ఖర్చుల కోసం ప్రాధాన్యం దేనికి లభిస్తోందో తెలియ-వస్తుంది. కాగా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, మరియు భారీ-టికెట్ సీజనల్ షాపింగ్ వంటి విభాగాల్లో క్రెడిట్ కార్డ్ వాడకం, ప్రత్యేకించి అమెజాన్ పే ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు జరుగుతుండటాన్ని గమనించవచ్చు.

అమెజాన్ పే ఇండియా మే 25లో పట్టణాల్లో ఉద్యోగస్తులైన మహిళల విషయంలో నిర్వహించి అంతర్గత సర్వే ఒకదానిని అనుసరించి, 95 శాతం తల్లులు, తమ గృహావసరాల కోసం జరిపే కొనుగోళ్లలో 50 శాతానికి పైగా కొనుగోళ్లను డిజిటల్‌గా జరుపుతున్నట్లు తెలియచేయటం ఆసక్తికరం. వీరిలో 54 శాతం మంది తాము, 75 శాతానికి పైగా గృహావసరాల లావాదేవీలను ఆన్‌లైన్‌లో జరుపుతామని చెప్పారు. గణనీయంగా 79 శాతం మంది డిజిటల్ చెల్లింపుల ద్వారా సమయం ఆదా అవుతుందనగా, తమ కుటుంబం జమాఖర్చులను నమ్మకంగా నిర్వహించటానికి దోహదం చేస్తోందని 57 శాతం మంది భావిస్తున్నారు

క్యాష్ నుండి డిజిటల్ పద్ధతికి మారటం వలన తమ ఖర్చులను కనిపెట్టుకుని ఉండగలగటం, నగదును హ్యాండిల్ చేయవలసి వస్తోందన్న వత్తిడి తగ్గటం, ఆర్థికపరంగా మరింత ఎక్కువ నియంత్రణ లభించటం ద్వారా తల్లులు సశక్తీకృతులయ్యారు. తద్వారా వారు తమ కుటుంబ బాధ్యతలను మరియు వ్యక్తిగత లక్ష్యాల కోసం సమయాన్ని ప్రభావవంతంగా కేటాయించగలగటానికి వారికి అవకాశాన్ని కలిగించింది.

**ప్ర2. మహిళలు డిజిటల్ పేమెంట్లను ఉ పయోగించటం విషయానికి వస్తే ప్రాంతీయ మార్కెట్లలో ఏవైనా ప్రత్యేకమైన పద్ధతులు లేదా వైఖరులను మీరు గమనించారా?**

టైర్ 2 3 శ్రేణి పట్టణాల్లో, డిజిటల్ చెల్లింపులను మహిళలు అవలంబించటం పెరగటం అనేది వాడకానికి, నమ్మకానికి మరియు వాటి గురించి ఎంత బాగా తెలిసి ఉన్నది అనే అంశాలతో బాగా ముడిపడి ఉంటుంది. ప్రత్యేకించి కిరాణా సామాగ్రులు, బిల్లు చెల్లింపులు, మరియు స్థానిక కిరాణా దుకాణాల్లో షాపింగ్ వంటి విభాగాల కోసం జరిపే చెల్లింపుల్లో %ఖూ×% ఆధిక్యతను కొనసాగిస్తోంది. చాలా కుటుంబాల్లో, చిన్న, తరచుగా జరిపే లావాదేవీలు, ప్రత్యేకించి రోజువారీ ఖర్చులను మేనేజ్ చేసేటందుకు మహిళలు యుపిఐ ని ఉ పయోగిస్తున్నారు.

మహిళలు, ప్రత్యేకించి పట్టణ ప్రాంతాలలో మహిళలు అమెజాన్ పే బ్యాలెన్స్ వంటి ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పిపిఐలు) వంటి తక్కువ-ఎక్స్పోజర్ కలిగిన టూల్సుకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. ఈ విధమైన టూల్స్, ఒక నిర్దిష్టమైన సొమ్మును ప్రీలోడ్ చేసుకుని, నమ్మకంగా లావాదేవీ జరిపి, వారి ప్రధాన బ్యాంకు ఖాతాలతో నిమిత్తం లేకుండా డిజిటల్ ఖర్చులను జరిపే అవకాశాన్ని కల్పిస్తాయి %-% తద్వారా వారు దగా లేదా మోసం వంటి వాటిని గురించి ఆందోళన చెందనవసరం ఉ ఒడదు.

స్థానిక మార్కెట్లలో, ఫ్యాషన్ మరియు సౌందర్యసాధనాలు, బిల్లుల చెల్లింపులు, ట్రావెల్ బుకింగులు, ఇంకా మరిన్ని విభాగాల్లో ప్లాన్ చేసుకుని జరిపే కుగోళ్ళ కోసం అమెజాన్ పే లేటర్ మరియు క్రెడిట్ కార్డుల వాడకం పెరగటాన్ని మేము గమనించాము. ఈ మార్కెట్లలో కీలకమైనది, నమ్మకం మరియు నియంత్రణ.

నిజానికి, సర్వే ద్వారా తెలియవచ్చిన విషయాలు దీనినే ధృవపరిచాయి. సర్వేలో పాల్గొన్నవారిలో 66 శాతానికి పైగా, డిజిటల్ పేమెంట్ సొల్యూషన్లు తమ భరోసాను మరియు వేరొక మీద ఆధార పడనవసరం లేదన్న నమ్మకాన్ని కలిగించినట్లు పేర్కొన్నారు. అంతే కాక, ఆర్థికపరమైన పనుల కోసం తమ భాగస్వాములు /కుటుంబసభ్యుల పై ఆధారపడటం తగ్గిందని చెబుతూ దైనందిన పరిస్థితుల్లో డిజిటల్ చెల్లింపులు ఏ విధంగా తమను సశక్తీకరించాయో చెప్పుకొచ్చారు.

**ప్ర3. అమెజాన్ పే ఫీచర్లలో, ప్రత్యేకించి తల్లులను ఆకట్టుకునే ఫీచర్లు కొన్ని చెప్పగలరా?**

అమెజాన్ పే లో మేము, కుటుంబం ఆర్థికవ్యవహారాలను మేనేజ్ చేసే తల్లులు చాలా మందికి అవసరమైన వాటిని అడ్రెస్ చేసేందుకు ఫీచర్లను అభివృద్ధి చేశాము. డిజిటల్ పేమెంటును అవలంబించటానికి ముఖ్యంగా దోహదం చేయటాన్ని గురించి మా యూజర్ చెప్పినది: అన్నింటికీ మించి 39% మంది సౌకర్యానికి పెద్దపీట వేస్తారు, 28% మందిని రివార్డులు మరియు క్యాష్‌బ్యాక్ లాభాలు ఆకట్టుకుంటాయి, 20% మంది వేగవంతమైన మరియు ప్రభావవంతమైన లావాదేవీలకు ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు, కాగా 14% మంది భద్రత మరియు హామీల మీద ప్రత్యేక దృష్టిని కేటాయిస్తున్నారు. వారు వెలిబుచ్చిన ఈ అభిప్రాయాలు, రోజువారి ఆర్థిక యాజమాన్యం చేసుకునేందుకు తల్లులకు అత్యంత అవసరమైన %-% సౌకర్యం, భరోసా మరియు విలువలను అందించేందుకు మా మౌలికమైన ఆఫరింగ్‌లకు రూపకల్పన చేశాయి.

ప్రతిరోజు లావాదేవీల కోసం మా యుపిఐ సర్వీస్, కిరాణా సామాగ్రుల షాపింగ్ మొదలుకుని యుటిలిటీ పేమెంట్ల వరకూ ప్రతిదానిని నిరాఘాటంగా నిర్వహిస్తోంది. కాగా, పాఠశాలల జీతాలు, పండుగ షాపింగు, లేదా అనుకోని ఖర్చుల వంటి భారీ వ్యయాలను మేనేజ్ చేసేందుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని అమెజాన్ పే లేటర్ అందిస్తోంది. అవసరమైన కొనుగోళ్ళ పై, ప్రత్యేకించి ఉపకరణాలు, దుస్తులు మరియు ఫ్యామిలీ షాపింగ్ వంటి విభాగాల్లో తక్షణ క్యాష్-బ్యాక్ ద్వారా అమెజాన్ పే %×జ×జ×% క్రెడిట్ కార్డ్ అదనపు విలువను జోడిస్తోంది. ఈ సొల్యూషన్లు సమిష్టిగా, తెలివైన ఆర్థిక ప్లానింగ్ మరియు కుటుంబం బడ్జెటింగుకు చక్కగా ఉపకరిస్తాయి. ప్రత్యేకించి డిజిటల్ చెల్లింపులను ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న తల్లులకు నమ్మకమే ముఖ్యమైన అంశమని అర్థం చేసుకుని మేము, యూజర్లకు అనుకూలమైన ఫీచర్లతో పాటుగా పటిష్టమైన భద్రతా చర్యలను కూడా ప్రవేశపెట్టాము. వన్-ట్యాప్ బిల్లు చెల్లింపులు, సురక్షితమైన అథెంటికేషన్, మనసుకు ప్రశాంతతను కలిగించే తక్షణం లావాదేవీ హెచ్చరికలు ఇందులో భాగాలు. మా మొబైల్-ఫస్ట్ ప్లాట్-ఫాం, పలు భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. ఇందువలన వివిధ రకాల నేపథ్యాలు కలిగిన యూజర్లకు ఇది అందుబాటులో ఉంటుంది. సత్వరం అందుబాటులో ఉండే మా కస్టమర్ సపోర్ట్, డిజిటల్ చెల్లింపు ప్రయాణంలో తల్లులు ఎల్లవేళలా తమకు సహకారం లభిస్తోందన్న భరోసాను పొందేట్లు చేస్తారు.

**ప్ర4. డిజిటల్ పేమెంట్ టూల్సును ఉపయోగించటానికి ఇప్పటికీ మీమాంస పడే తల్లులకు ఏదైనా సలహా ఇవ్వగలరా?**

డిజిటల్ అవలంబన, అతిగా ఉండవలసిన అవసరం ఏమీ లేదు. నేను సూచించేది ఏమిటంటే, మౌలికమైన వాటితో మొదలు పెట్టండి, తక్కువ-రిస్క్ లావాదేవీలైన %-% మొబైల్ బిల్లులు కట్టటం లేదా తెలిసిన వ్యక్తికి సొమ్మును పంపటం- వంటి వాటితో ప్రారంభించి, ఆ అనుభవం ఎలా ఉన్నదో గమనించండి. అమెజాన్ పే తో సహా నేడు చాలా ప్లాట్‌ఫారంలు, పలు అంచెల రక్షణ ఫీచర్లను, వారి డిజిటల్ ప్రయాణం భద్రంగా ఉన్నదని తెలిసేందుకు కస్టమర్ సపోర్ట్ లను అందిస్తాయి.

మా అంతర్గత పరిశోధన, రెండు ప్రాథమిక ఫైనాన్షియల్ వ్యక్తిత్వాలను వెలుగులోకి తెచ్చింది. వారి "సొమ్ము వ్యక్తిత్వం,"ను వివరించేటప్పుడు, వర్క్-లైఫ్-మనీ సమతౌల్యాన్ని నైపుణ్యంతో సాధించే 35% మంది తల్లులను "ద బ్యాలెన్సర్" గా గుర్తించటం జరిగింది. మరొక 23% మంది %-% ఖచ్చితమైన పద్ధతిలో బడ్జెటింగ్ నిర్వహించే భవిష్యత్తు కోసం కృషి చేసే తల్లులు తమను తాము "ద ప్లానర్"గా భావిస్తున్నారు. పరిశోధనలో తెలియవచ్చిన ఈ అంశాలు, నేటి డిజిటల్ అర్థవ్యవస్థలో అవసరమైన ఆర్థిక మనోభావనలను ఇప్పటికే భారతదేశపు తల్లులు కలిగి ఉన్నారని %-% వారు పాటిస్తున్న ఆర్థిక పద్ధతులను పరిపూర్ణం చేసేందుకు వారికి కేవలం సహజమైన పరికరాలు మాత్రమే అవసరమని, వెల్లడిస్తున్నాయి.

కొద్ది కాలంగా డిజిటల్ టూల్స్, గణనీయంగా సమయాన్ని ఆదా చేస్తున్నాయి, పెట్టే ఖర్చును గమనించుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి, అర్థవంతమైన రివార్డులు మరియు లాభాలను అందుబాటులోకి తెస్తున్నాయి. నమ్మకమైన ఒకే ప్రదేశంలో అన్ని చెల్లింపుల జరపగలిగే ఉత్తమమైన సౌలభ్యాన్ని అమెజాన్ పే అందిస్తోంది. నెలవారి బిల్లులు, బీమా ప్రీమియంలు, ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్‌లు, లేదా రోజువారి చెల్లింపులు, అన్నింటినీ నిరంతరాయంగా, తమకు నచ్చిన పద్ధతిలో చెల్లించగలుగుతారు. తల్లులు ఎప్పుడూ తెలివిగా ఆర్థికవ్యవహారాలను ప్లాన్ చేస్తూ వచ్చారు %-% వారు ఇంతకాలం నుండి చేస్తూ వచ్చినవాటినే మరింత వేగంగా, స్మార్ట్‌గా చేసేందుకు డిజిటల్ చెల్లింపులు మరిన్ని టూల్సును అందిస్తాయి.



సూర్య
www.suryaa.com
11.5.2025



# నవ్వుతున్న మనసుల వెనుక నిశ్శబ్దంగా విలపిస్తున్న వేదన

ఎంతో బరువు మోయగల హృదయం... ఒత్తిడికి ఎందుకు ఓడిపోతుంది?

అవగాహన లోపమే ప్రమాదం: ఒత్తిడిని తేలికగా తీసుకోకండి

ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో జీవితం సాంకేతికంగా సౌకర్యవంతంగా మారిందనుకునే సమయంలో, మనసు మాత్రం మరింత భారంగా మారుతోంది. రోజూ ఎదురయ్యే పనిబారాలు, సంబంధాల అర్థం పర్థం లేని ఒత్తిళ్లు, సామాజిక మీడియా ప్రభావం, మరియు నిరంతరమైన 'ప్రదర్శన' కృషి ఇవన్నీ కలిసి మన ఆత్మస్థైర్యాన్ని నెమ్మదిగా హరిస్తున్నాయి. చాలా మంది నిద్రలేమితో, ఆలోచనల వణుకుతో, అప్రయత్న ఆగ్రహంతో బాధపడుతున్నారు. కానీ దీన్ని ఎవరూ మానసిక సమస్యగా గుర్తించాలనే ఆలోచన చేసుకోవడం లేదు. ఎందుకూ తెలియని ఉక్కిరిబిక్కిరి%ొ% నిదానంగా నశిస్తున్న మన లోకపు లోపలి బాధ. ఎంతో బరువు మోయగల హృదయం... ఒత్తిడికి ఎందుకు ఓడిపోతుంది? మనశ్శక్తికి పరిమితి లేదు అనుకుంటూ, మౌనంగా తిప్పుకొంటున్న మానసిక బాధలకు గళం ఇవ్వాల్సిన సమయం ఇది ఒత్తిడిని ఎదుర్కొనడంలో శరీరం ఫైట్ లేదా ఫ్లయిట్ ప్రతిస్పందనను ప్రదర్శిస్తుంది. ఇది తాత్కాలికంగా సహాయపడినా దీర్ఘకాలంలో మన నరాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కొంతమందిలో బర్నౌట్ సిండ్రోమ్ కి, మరికొంతమందిలో ఆత్మహత్యల ఆలోచనలు కి దారితీస్తోంది. ముఖ్యంగా




విద్యార్థులు, ఉద్యోగస్తులు, మరియు మహిళలు ఒత్తిడికి ఎక్కువగా లోనవుతున్న సమూహాలలో ఉంటున్నారు. అయినప్పటికీ, వారు మానసిక నిపుణలను కలవడాన్ని అవమానంగా భావించడం మన సమాజంలో ఇప్పటికీ బలంగా ఉంది.

మానసిక ఆరోగ్యం సరైన మద్దతు లేకుండా వదిలేస్తే అది వ్యక్తిగతంగా కాక సమాజపరంగా కూడా ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. అధిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తులు తమను తాము గౌరవించలేకపోతారు, ఇతరులను నమ్మలేరు, మరియు అసూయ, క్రోధం, నిస్పృహ వంటి భావోద్వేగాలను అదుపులో పెట్టలేరు. ఇది కుటుంబ సంబంధాలను భంగపరుస్తుంది, పనితీరు దెబ్బతీస్తుంది, చివరకు జీవితం విలవిల్లాడే స్థితికి చేరుతుంది.

**ముందుచూపు దిశగా ం మార్పు అవసరం!**

ఒత్తిడిని ఎదుర్కొనడం అంటే కేవలం ధైర్యం చెప్పడం కాదు. ఆత్మవిశ్లేషణ, స్వీకార సామర్థ్యం, ప్రొఫెషనల్ సహాయం. ఇవే దీని తాలూకు పరిష్కార మార్గాలు. మానసిక నిపుణలను కలవడంలో ఎలాంటి సందేహం ఉంచుకోవాల్సిన అవసరం లేదు, అది చైతన్యానికి నిదర్శనం. కౌన్సెలింగ్, సైకోథెరపీ, అవసరమైతే మందులు ఇవన్నీ మన బలహీనతలను తగ్గించేందుకు కాదు, మన బలాన్ని తిరిగి పొందేందుకు ఉన్నాయి అని గుర్తుంచుకోవాలి. మనసు అనేది శరీరానికి మార్గదర్శకమైన అస్త్రం. దాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే మన పునాదులనే లెక్కచేయకపోవడం. ఇప్పుడు మన చేతుల్లో ఉన్న ముఖ్యమైన మార్పు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం, మౌనం తొలగించడం, సహాయం కోరడాన్ని స్వీకరించడం.

**మనసు ప్రశాంతంగా ఉంటేనే, శరీర ఆరోగ్యం**

ఈ ప్రపంచం పరిగెత్తుతోందని మనం కూడా అలాగే పరుగులు పెట్టాల్సిన అవసరం లేదు. మన ఆరోగ్యం ముందు దారితప్పిన ప్రదర్శనలు ముఖ్యం కాదు. ఒత్తిడిని చిన్నచూపు చూడకండి ఇది శరీరం కన్నా ముందుగా మనసును గాయపరుస్తుంది. అవసరమైతే సహాయం కోరండి. మన జీవితం విలువైనది. మనసు ప్రశాంతంగా ఉంటేనే, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అదే నిజమైన విజయం

**- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి 9703935321**

## 2032 నాటికి ఆసియా క్రాస్-బోర్డర్ చెల్లింపులు

# $ 23.8 ట్రిలియన్లకుపెరుగుతాయి

"ధనం మూలం ఇదం జగత్తు" అనేది ఒక సామెత, దీని అర్థం "ధనం ఈ లోకానికి మూలం". అంటే, డబ్బు ఈ ప్రపంచంలో ప్రతి దానికి మూలమని దీని భావం. Money 2020- ఫిన్‌టెక్పరిశ్రమలో ఆవిష్కరణలనుప్రపంచ వ్యాప్తిగా వేదికలను కల్పిస్తు ప్రోత్సాహిస్తున్న సంస్థ. ప్రపంచ వ్యాప్తిగాఅనేక వందల ఫిన్‌టెక్సంస్థలతోకలసి పనిచేస్తూ fintech ఆవిష్కరణలకైకృషి చేస్తున్న సంస్థ.

మనీ20/20 ఆసియా ఫిన్‌టెక్ స్టార్టప్‌లను వినూత్నమైన మరియు అత్యాధునిక పరిష్కరాలనుఅభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ఈవెంట్ అత్యుత్తమ స్టార్టప్‌ల సమూహాన్ని థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్నగరములోవిలేకరుల సమావేశంలో ఆవిష్కరించింది. ఆర్థిక నిర్వహణ, వెబ్3 టెక్నాలజీ ద్వారా చెల్లింపులు, నిర్మాణ పరిశ్రమకు ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం, మనముఅభివృద్ధి చెందుతున్న కొద్దీ, అత్యంత వినూత్నమైనఆలోచనలు మరియు కంపెనీలు వేగంగాఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లో వృద్ధిని నడిపించాయి.

"ఈ స్టార్టప్‌లవ్యవస్థాపకులు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న సృష్టికర్తలు, ఆలోచనాపరులు మరియు ఆవిష్కర్తలు" అని మనీ20/20 చీఫ్ స్ట్రాటజీ అండ్ గ్రోత్ ఆఫీసర్ స్కార్లెట్ సీబర్ అన్నారు.

"ఈ సంవత్సరం మా స్టార్టప్ ఈవెంట్ తదుపరి తరం ఆర్థిక సాంకేతికను,ఆలోచనలను మెరుగు పరచుకనటానికి తమ దృష్టిని ప్రపంచంలోని ఫిన్‌టెక్పరిశ్రమతో పంచుకోవడానికి మరియు నేటి ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోవడానికి వారికి సహాయపడటానికి ఒక గొప్ప వేదిక."

2032 నాటికి ఆసియా క్రాస్-బోర్డర్ చెల్లింపులు $ 23.8 ట్రిలియన్ల కు పెరుగుతాయని మనీ20/20 మరియు FXC ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. ఈ వృద్ధి రేటు ప్రపంచ సగటును మించిపోయింది మరియు 2032 నాటికి ప్రపంచ సరిహద్దు ప్రవాహాలలో ఆసియా-పసిఫిక్ వాటాను 36.8%కి పెంచుతుంది.

మనీ20/20 ఆసియా ఫిన్‌టెక్ స్టార్టప్‌లను వినూత్నమైన మరియు అత్యాధునిక పరిష్కరాలనుఅభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని ప్రముఖ ఫిన్‌టెక్ ఈవెంట్ అత్యుత్తమ స్టార్టప్‌ల సమూహాన్ని విలేకరుల సమావేశంలో ఆవిష్కరించింది. ఆర్థిక నిర్వహణ, వెబ్3 టెక్నాలజీ ద్వారా చెల్లింపులు, నిర్మాణ పరిశ్రమకు ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం, మనముఅభివృద్ధి చెందుతున్న కొద్దీ, అత్యంత వినూత్నమైనఆలోచనలు మరియు కంపెనీలు వేగంగాఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లో వృద్ధిని నడిపించాయి

Money 2020- ఫిన్‌టెక్పరిశ్రమలో ఆవిష్కరణలనుప్రపంచ వ్యాప్తిగావేదికలను కల్పిస్తు ప్రోత్సాహిస్తున్న సంస్థ. ప్రపంచ వ్యాప్తిగాఅనేక వందల ఫిన్‌టెక్సంస్థలతోకలసి పనిచేస్తూ fintech ఆవిష్కరణలకైకృషి చేస్తున్న సంస్థ డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మార్చడం ప్రారంభించినప్పుడు, Money20/20 ప్రపంచ ఫిన్‌టెక్ వ్యవస్థ యొక్క గుండెచప్పుడుగా మారింది.

మనీ20/20 యూరప్జూన్ 4-6 తేదీలలో నెదర్లాండ్స్ రాజధాని ఆమ్స్టర్డామ్‌లో జరిగే ప్రదర్శన. విశ్లేషణలు మరియు సాంకేతికతలు ఎంత అధునాతనంగా ఉండబోతున్నయోఅన్వేషిస్తుంది

'కస్టమర్ యూనివర్స్ ఆఫ్ వన్' మరియు ఫైనాన్స్‌లో హైపర్-పర్సనలైజేషన్ యొక్క భవిష్యత్తును లోతుగా పరిశీలిస్తుంది

**UPI - భారత దేశములోఒక గొప్ప ఆవిష్కరణ**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా భారతదేశం ప్రజల క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేసింది. 2016లో ప్రారంభించినప్పటి నుండి యూపీఐ మిలియన్ల మందికి డిజిటల్ లావాదేవీలను సులభతరం




చేసింది. యుపీఐతో భారతదేశం సాధించిన విజయం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రఖ్యాత నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్వదేశీ ఫిన్‌టెక్ సొల్యూషన్ పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆర్థికంగా తగ్గించడానికి బ్యాంకింగ్ విధానాలతో ఎలా మార్చిందని, మినహాయింపు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సమానమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం వంటి గురించి వివరిస్తున్నారు.

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరిగాయి. వినియోగదారులు ఇంటర్నెట్‌లో లావాదేవీలు చేయడానికి అభివృద్ధి చెందుతున్న మార్గాలను ఎక్కువగా అవలంబిస్తున్నారు. ఇతర విషయాలతోపాటు యూపీఐ ప్రయోజనాలు భారతదేశానికి మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవడం భారత ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం. 10 కి పైగా దేశాలు ఇతర దేశాలు కూడా దీని వల్ల ప్రయోజనం పొందబోతున్నాయి,

ఇప్పటికేభూటాన్, మారిషస్, నేపాల్, సింగపూర్, శ్రీలంక మరియు ఫ్రాన్స్‌తో సహా ఏడు దేశాలలో UPI చెల్లింపులు ఆమోదించబడుతున్నాయి. %దీ\×వీ,ా్రష్టశీఅవూవ,ా్ఖప్ఎ% మరియు Google Pay వంటి మూడవ పక్ష అప్లికేషన్ ప్రొవైడర్లతో సహా ఇరవై యాప్‌లు ఇటువంటి అంతర్జాతీయ లావాదేవీలకు మద్దతు ఇస్తున్నాయి

**Dr Vasireddy Vijaya kumar**
**9848647456**

# మెటా ఏఐ యాప్ వచ్చేసింది.. ఇది పూర్తిగా ఉచితం

ప్రస్తుతం ఏ నోట విన్నా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాటే. ఏఐ వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. ఈ తరుణంలో ఓపెన్‌ఏఐ సంస్థ చాట్జీపీటీ చాట్బాట్ వంటివి సంచలనాలు సృష్టిస్తుంటే.. మెటా ఎక్కడా తగ్గకుండా.. తన సేవల్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్ను లాంచ్ చేసింది. ప్రత్యేక ఫీచర్లతో ఈ అప్లికేషన్ను తీసుకొచ్చింది. చాట్ జీపీటీకి యూజర్ బేస్ పెరిగిన నేపథ్యంలో అనేక ఏఐలు పోటీగా మార్కెట్లోకి వస్తున్నాయి. ఇదే సమయంలో మెటా నుంచి కూడా తాజాగా కొత్త ఏఐ యాప్ వెలుగులోకి వచ్చేసింది. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలగిన ఈ యాప్, చాట్బాట్ రంగంలో చాట్ జీపీటీకి గట్టి పోటీ ఇవ్వడా నికి సిద్ధమైంది. యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్ఫాంపై ఉచితంగా అందుబాటులో ఉంది. దీని ఇంటర్ఫేస్ ఆకర్షణీయంగా రెస్పాన్స్ మరింత సహజంగా, మనిషి లా అనిపించేలా రూపొందించారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా చాట్, రచనలు, హ్యూమర్, సహాయక సమాచారం ఇలా అనేక రంగాల గురించి అద్భుతంగా సమాచారం అందిస్తుంది. లామా 4 లాంగ్వేజ్ మోడల్తో రూపొందింది ఈ కొత్త ఏఐ యాప్. ఈ ఏఐతో మాట్లాడటం మరింత సులభమట. ఎలాంటి ప్రశ్నలకైనా సునాయాసంగా సమాధానం చెప్పగలదని కంపెనీ వెల్లడించింది. ఇన్స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్బుక్లో ప్రతిరోజూ చాలామంది మెటా ఏఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకూ ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది.

**చేతులు ఉపయోగించకుండా సహజంగా మాట్లాడొచ్చు** మెటా ఏఐ యాప్లో వాయిస్ చాట్ మోడ్ సూపర్ హైలైట్ అని చెప్పవచ్చు. లామా 4 ఏఐ మోడల్తో నడిచే ఈ ఫీచర్ ద్వారా మీరు చేతులు ఉపయోగించకుండా సహజంగా మాట్లాడొచ్చు. ఇమేజ్ క్రియేషన్, ఎడిట్ చేయడం కూడా వాయిస్తో సాధ్యం. ఫుల్-డ్యూప్లెక్స్ స్పీచ్ టెక్నాలజీతో మరింత మానవీయ అనుభూతి ఉంటుంది. కానీ ఇది ప్రస్తుతం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్లో మాత్రమే అందుబాటులో ఉంది.

**మల్టీటాస్కింగ్** మెటా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో చాట్బాట్తో సంభాషిస్తూ డివైజ్లో ఇతర యాప్ల ఉపయోగించొచ్చు. అంటే మల్టీటాస్కింగ్ చేయవచ్చన్న మాట. ఇకపోతే మైక్రోఫోన్ ఆన్లో ఉందని తెలియజేసేందుకు స్క్రీన్పై ఓ ఐకాన్ ఉంటుంది. ఈ ఏఐ అసిస్టెంట్తో ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ ఫీచర్లను కలిగి ఉంటుంది. అయితే దీనికోసం టెక్ట్స్ లేదా వాయిస్ ఏ రూపంలో నైనా ప్రాంప్ట్ను అందిచొచ్చు.

**డిస్కవర్ ఫీడ్ అనే స్పెషల్ ఫీచర్తో సోషల్ టచ్** ఈ యాప్లో డిస్కవర్ ఫీడ్ అనే స్పెషల్ ఫీచర్ ఉంది. ఇక్కడ యూజర్లు తమ ఏఐ ప్రాంప్ట్, ఇమేజ్లు, చాట్బాట్ రిప్లయ్లను షేర్ చేయొచ్చు. ఇతరులు వాటిని లైక్ చేయొచ్చు, కామెంట్ లేదా రీమిక్స్ చేయొచ్చు. మెటా రే బాన్ స్మార్ట్ గ్లాసెస్తో కూడా ఈ యాప్ లింక్ అవుతుంది. గ్లాసెస్లో స్టార్ట్ చేసిన సంభాషణలను యాప్ లేదా వెబ్సైట్లో కొనసాగించొచ్చు.

సూర్య
www.suryaa.com
11.5.2025
ఆదివారం అనుబంధం

# హరిత హైడ్రోజన్




## భారత శక్తి భవితవ్యానికి గ్రీన్ ట్రాక్

**దేశం పునరుత్పాదక శక్తుల వైపు అడుగులు వేస్తున్న ఈ సంక్రమణ దశలో, "జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్" అనేది భారత శక్తి రంగంలో ఊహించని మార్పులకు నాంది పలుకుతుంది. జలవాయు మార్పులను ఎదుర్కొనడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, మరియు శాశ్వత ఇంధన భద్రతకు దారితీసే ఈ చర్య ఒక ద్రష్టవ్యమైన ముందడుగు. అయితే ఈ గమ్యానికి చేరే మార్గం ఎంత సులభం? ప్రయాణం ఎంత స్థిరంగా సాగుతోంది? అనేక అంశాలు విశ్లేషణకు ఉపక్రమిస్తున్నాయి.**

ప్రపంచవ్యాప్తంగా శక్తి (ఎనర్జీ) రంగానికి డిమాండ్ పెరుగుతోంది. దీనికి అనుగుణంగా చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలు, తద్వారా సృష్టించాల్సిన శుద్ధ శక్తి వనరులు అంతర్జాతీయంగా పునరుత్పాదక శక్తి వనరుల ఆవశ్యకతను పెంచుతున్నాయి. భారతదేశం క్లీన్ ఎనర్జీ ట్రాన్స్ఫర్మేషన్లో భాగంగా రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యాలను నిర్దేశించింది. ఇటీవల కాలంలో భారత్ చేపడుతున్న కార్యక్రమాలు, ఇతర అంశాలపై పోటీపరీక్షార్థులు అవగాహన కలిగి ఉండాలి.

**ప్రధాని ప్రకటన:** 2023 జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లక్ష్యం ం 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడం. ఇది దేశానికి స్వచ్ఛమైన ఇంధన సాధన మాత్రమే కాక, ప్రపంచ హైడ్రోజన్ మార్కెట్లో భారతదేశం స్థానం కల్పించాల్సిన మిషన్గా మారింది. 125 గిగావాట్ల రిన్యూవబుల్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటునూ దీని ద్వారా సాధించాలన్నది కేంద్ర లక్ష్యం. దీని కోసం కేంద్రం రూ. 19,744 కోట్ల బడ్జెట్ను కేటాయించింది. ఇందులో అత్యధికంగా సైట్ ( ఎస్ ఐ జి హెచ్ టి – స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ ) ప్రోగ్రాంకు రూ. 17,490 కోట్లు వెచ్చించబడతాయి. పైలట్ ప్రాజెక్టులు, పరిశోధన అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు మిగతా నిధులు కేటాయించబడ్డాయి.

**భారత పునరుత్పాదక శక్తి వనరుల లక్ష్యాలు :** ఇంటెండెడ్ నేషనల్ డిటర్మైండ్ కంట్రిబ్యూషన్స్ (ఐఎన్డీసీ) ప్రకారం పునరుత్పాదక శక్తి వనరుల నుంచి 2030 నాటికి 50 శాతం కుములేటివ్ ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయాలి.

పంచామృత లక్ష్యాల్లో నిర్దేశించినట్లు 2030 నాటికి శిలాజేతర శక్తి వనరుల నుంచి 500 గిగావాట్ల శక్తిని ఉత్పత్తి చేయాలి. అంతేకాకుండా 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి కెపాసిటీని స్థాపించాలి. శక్తి మంత్రిత్వ శాఖ ఇటీవల (జూన్ 2024 నాటికి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, పునరుత్పాదక శక్తి వనరుల నుంచి స్థాపిత సామర్థ్యం: 195 బిజూ (మొత్తం సామర్థ్యంలో 43.7%)

**మొత్తం స్థాపిత సామర్థ్యం విడివిడిగా:**

సౌరశక్తి: 19.2% (85 గిగావాట్లు)
పవనశక్తి: 10.5% (46 గిగావాట్లు)
బయోమాస్: 2.3% (10 గిగావాట్లు)
వేస్ట్ టు ఎనర్జీ: 0.1% (0.5 గిగావాట్లు)

మొత్తం స్థాపిత సామర్థ్యంలో శిలాజేతర ఇంధనాల నుంచి స్థాపితమైన సామర్థ్యం: 23 గిగావాట్లు (మొత్తం స్థాపిత సామర్థ్యంలో 45.5%)

భారతదేశం గ్లోబల్ ర్యాంకింగ్లో పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం దృష్ట్యా నాలుగో స్థానంలో, పవన శక్తి స్థాపిత సామర్థ్యంలో నాలుగో స్థానంలో, సోలార్ పవర్ కెపాసిటీలో అయిదో స్థానంలో ఉంది.

**హైడ్రోజన్ ఎనర్జీ :** హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్లో రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మారుస్తారు. దీన్ని అత్యంత శుద్ధమైన విద్యుత్ శక్తిగా భావిస్తారు. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్లో రసాయన చర్య జరిగినప్పుడు విద్యుత్ శక్తి ఉత్పత్తి అవుతుంది. దీనితోపాటు ఉష్ణం, నీరు సహఉత్పత్తులుగా లేదా బైప్రొడక్ట్గా విడుదలవుతాయి. గ్రీన్ హైడ్రోజన్ లేదా హరిత హైడ్రోజన్ను అత్యంత శుద్ధ శక్తి వనరుగా భావిస్తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కూడా పునరుత్పాదక శక్తి వనరు అయిన సౌర లేదా పవనశక్తిని వినియోగించి, నీటిని ఫోటోక్యాటలైసిస్ లేదా ఎలక్ట్రోక్యాటలైసిస్ ప్రక్రియతో విచ్ఛిన్నం చేసి హైడ్రోజన్, ఆక్సిజన్గా వేరుచేస్తారు. ఈ హైడ్రోజన్ అత్యంత సమర్థవంతమైందిగా, కాలుష్యరహితంగా ఉంటుంది.

గ్రీన్ హైడ్రోజన్ను మరింత సమర్థవంతంగా వినియోగించడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వాటిలో ముఖ్యమైనవి...

1. నీటిని వేరుపరిచి హరిత హైడ్రోజన్ను తయారు చేయడానికి సహజ వనరు లను వినియోగించడం వల్ల దీన్ని శుద్ధమైన శక్తి వనరుగా పరిగణిస్తారు.
2. ఈ హరిత హైడ్రోజన్ను వినియోగించి రవాణా రంగం, షిప్పింగ్, స్టీల్ పరిశ్రమలను కార్బన్ రహిత రంగాలుగా మార్చి 2070 నాటికి సున్నా ఉద్గారాల స్థాయికి చేరవచ్చు.
3. గ్యాసోలిన్ కంటే హరిత హైడ్రోజన్ను మూడు రెట్లు శక్తిమంతమైందిగా, సమర్థవంతమైందిగా భావిస్తారు.
4 హరిత హైడ్రోజన్ను శుద్ధ శక్తి వనరుగానే కాకుండా అత్యంత పర్యావరణహితమైందిగా భావిస్తున్నారు.

**దీని లక్ష్యాలు:** ఏడాదికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ను నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా ఉత్పత్తి చేయాలని నిర్దేశించారు. భారతదేశం ప్రస్తుతం 6.5 మిలియన్ మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ను ఏటా ఉత్పత్తి చేస్తుంది. ఈ ఉత్పత్తి అయిన హైడ్రోజన్ను క్రూడ్ఆయిల్ రిఫైనరీలో, ఎరువుల ఉత్పత్తిలో వాడుతున్నారు.

**రాష్ట్రాల సహకారం అవసరం:** ప్రస్తుతం ఈ మిషన్ అమలు దశలో ఉన్నా, వేగం ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కొన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాలు హరిత హైడ్రోజన్ హబ్ల ఏర్పాటుకు ముందంజలో ఉన్నాయి.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
11.5.2025




విశాఖపట్నంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్కు గర్వకారణం. కానీ తెలంగాణ ఈ రంగంలో ఇంకా గణనీయమైన పాత్ర పోషించలేదు. ఇది సమయస్ఫూర్తి కలిగి ముందుకెళ్లాల్సిన సందర్భం. 2025–26 బడ్జెట్లో కేంద్రం ఈ మిషన్కు రూ.600 కోట్లు కేటాయించింది. ఇది గత సంవత్సర కేటాయింపుతో పోలిస్తే రెండు రెట్లు అధికం. కానీ ఈ మొత్తం, ఈ మిషన్కి అవసరమైన వాస్తవిక వ్యయంతో పోల్చుకుంటే, సరిపడినదేనా అన్నదానిపై సందేహాలున్నాయి. ఇంకా, ఖర్చు ఆధారంగా ఇప్పటి వరకు ఎంత నిధులు ఖర్చు అయ్యాయన్న వివరాలు పూర్తిగా ప్రజల ముందు లేవు. ఈ మిషన్ అమలులో రాష్ట్రాల పాత్ర అమితమైనది. భూముల కేటాయింపు, నీటి వనరుల యాక్సెస్, పవర్ కనెక్షన్లు, పరిశ్రమల అనుమతులు, లోకల్ పొల్యూషన్ కంట్రోల్నిబంధనలు – ఇవన్నీ రాష్ట్రాల చేతి లోనే ఉన్నాయి. కేంద్రం లక్ష్యాలు ఎంత ఉన్నా, రాష్ట్రాలు సమన్వయం లేకుండా ముందుకు వెళ్లడం కష్టమే. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య స్పష్టమైన వ్యూహాత్మక వ్యత్యాసం కనిపిస్తోంది.

ప్రస్తుతం చమురు వంటి శిలాజ ఇంధనాల నుంచి బ్లూ, గ్రే హైడ్రోజన్లను తయారు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో కాలుష్య కారక కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయి. ఇందుకు భిన్నంగా సౌర, పవన శక్తి వంటి శుద్ధ, పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా తయారయ్యే విద్యుత్తును ఉపయోగించి నీటిని ఆక్సిజన్, హైడ్రోజన్గా విడగొడతారు. కాలుష్యానికి తావులేని ఈ పద్ధతిలో తయారయ్యే దాన్ని గ్రీన్ హైడ్రోజన్గా పిలుస్తారు. ఈ ప్రక్రియలో కర్బన ఉద్గారాలు, వాయు కాలుష్యం వెలువడవు. అత్యధిక ఉద్గారాలను వెలువరిస్తున్న ఉక్కు, ఎరువులు, చమురు శుద్ధి, రవాణా రంగాలలో గ్రీన్ హైడ్రోజన్ వినియోగం వాతావరణానికి రక్షణగా నిలుస్తుంది. 2070 కల్లా కర్బన ఉద్గారాల తటస్థత సాధించాలనే ఇండియా లక్ష్యానికి ఇది ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

**అధిగమించాల్సిన సవాళ్లెన్నో...**

ఎన్టీపీసీ ఏపీలోని పూడిమడకలో 1600 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే హబ్ ఏడాదికి 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ను ఉత్పత్తి చేయగలదు. దాంతో పాటు 7500 టన్నుల హరిత మెథనాల్, హరిత వైమానిక ఇంధనాలనూ తయారు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో అనుబంధ సంస్థల స్థాపనకు భారీగా పెట్టుబడులు రప్పించి, విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. 2030కల్లా ఏటా 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం 2023లో జాతీయ మిషన్ను ప్రారంభించింది. దీనికి రూ.19,744 కోట్లు కేటాయించింది. అందులో రూ.600 కోట్లను 2024–25 సంవత్సరంలో ఖర్చు చేస్తారు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వల్ల దేశంలో ఎనిమిది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రవహించడంతోపాటు, ఆరు లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. లక్ష కోట్ల రూపాయల మేర చమురు, బొగ్గు వంటి శిలాజ ఇంధనాల దిగుమతులు తగ్గిపోతాయి. హరిత హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి గిరాకీ పెంచడానికి రూ.13,000 కోట్లతో (స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్(సైట్) నిధిని ఏర్పాటు చేశారు. ఒక కిలో బ్లూ లేదా గ్రే హైడ్రోజన్ తయారీకి 1.9 నుంచి 2.4 డాలర్ల వ్యయం అవుతుంది. అదేస్థాయిలో గ్రీన్ హైడ్రోజన్ తయారీకి 3.5 నుంచి 5.5 డాలర్లు ఖర్చవుతుంది.

నీ ట ి

విద్యుద్విశ్లేషణ(ఎలక్ట్రాలిసిస్)కు కావాల్సిన ఎలక్ట్రోలైజర్లు, మెంబ్రేన్లు, కంప్రెషర్ల వంటి సాధనాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడం వల్ల వ్యయం పెరిగిపోతోంది. వీటిని స్వదేశంలోనే తయారు చేస్తే ఖర్చులు తగ్గి మరింతగా గిట్టుబాటయ్యే అవకాశం ఉంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో అందరికన్నా ముందుగా ప్రవేశించిన వారికి తరవాత వచ్చిన వారికన్నా ఎక్కువ లాభాలు, ప్రయోజనాలు సిద్ధిస్తాయి. మొదట వచ్చినవారు తాము గడించిన అనుభవంతో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోగలుగుతారు. గ్రీన్ హైడ్రోజన్ యూనిట్లకు 'సైట్' నిధితోపాటు వివిధ రకాలుగా రుణ సదుపాయం కల్పించాలి. సబ్సిడీలు ఇవ్వాలి.

**లాభాలు అనేకం**

భారత్లో పెద్దయెత్తున సౌర, పవన విద్యుత్తు వనరులను తయారు చేసే అవకాశాలు ఉన్నాయి. అలా చౌకగా లభించే విద్యుత్తుతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని భారీస్థాయిలో చేపట్టవచ్చు. హరిత విద్యుత్తుతో తయారైన ఉక్కు కొనుగోలుకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, హరిత విద్యుత్తు సాంకేతిక పరిజ్ఞానాల్లో నవీకరణను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగానికి ప్రభుత్వం అండగా నిలవాలి. గ్రీన్ హైడ్రోజన్ను విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు. స్వదేశంలో తగినంత ఉత్పత్తి లేక చమురు, సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలను భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకోక తప్పడం లేదు. దీన్ని నివారించడానికి గ్రీన్ హైడ్రోజనే శరణ్యమవుతుంది. దాంతో నడిచే రైళ్లు, బస్సులు, ఇతర మోటారు వాహనాలతో వాయు కాలుష్యం బాగా తగ్గుతుంది. ఉక్కు, సిమెంటు ఉత్పత్తి కార్యకలాపాల్లోనూ గ్రీన్ హైడ్రోజన్ను వినియోగించడం వల్ల స్వచ్ఛమైన గాలి పీల్చుకోగలుగుతాం.

**ముందున్న మార్గం**


భారత్ ఆశిస్తున్నట్లు 2030 నాటికి 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ తయారు చేయాలంటే పునరుత్పాదక ఇంధన వనరుల సాయంతో 100–125 గిగాటన్నుల విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని అదనంగా సమకూర్చుకోవాలి. అంటే సౌర, పవన విద్యుత్ కేంద్రాల నిర్మాణం జోరందుకోవాలి. విద్యుద్విశ్లేషణ సాధనాలు, ఇతర ఉపకరణాలను దిగుమతి చేసుకోవడం కాకుండా స్వదేశంలోనే తయారు చేసుకోవాలి. తద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. ఈ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలి. భూ కేటాయింపులు, ఎగుమతి ప్రోత్సాహకాలు అందిస్తే మరిన్ని పెట్టుబడులు ప్రవహించి ప్రాజెక్టులు త్వరగా పూర్తవుతాయి. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం, విశ్వవిద్యాలయాలు, ఆర్అండ్డీ సంస్థల్లో నవకల్పనల ద్వారా ఈ రంగంలో సత్వర పురోభివృద్ధి సాధించవచ్చు. ఎన్టీపీసీ నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్ సాంకేతిక మైలురాయి మాత్రమే కాదు– వాతావరణ, పర్యావరణ హిత సుస్థిరాభివృద్ధిలో కీలక ముందడుగుగా మారే అవకాశం ఉంది. అందుకే, ఎన్టీపీసీతోపాటు రిలయన్స్, అదానీ, గ్రీన్ కో వంటి ప్రైవేటు సంస్థలూ ఈ రంగంలోకి దిగాయి. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ వంటి ప్రభుత్వరంగ సంస్థలు కూడా గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రకటించాయి. 2030కల్లా పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 500 గిగావాట్ల విద్యుదుత్పాదన సాధించాలని ప్రభుత్వం లక్షిస్తోంది. 2047కల్లా ఇంధన రంగంలో స్వయంసమృద్ధి సాధించాలని ధ్యేయంగా పెట్టుకుంది. ఈ లక్ష్య సాధనలో గ్రీన్ హైడ్రోజన్ కీలక సాధనమవుతుంది.

**సవాళ్ళకు పరిష్కారాలు ఇదిగో !**

ఈ మిషన్ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ముందుగా చెప్పాల్సిందేమంటే – హరిత హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఇప్పటికీ అధికంగా ఉంది. ప్రస్తుతం ఒక కిలో హరిత హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడానికి సగటున రూ.250%–%300 పడుతోంది. ఇది 'గ్రే హైడ్రోజన్'తో పోల్చితే రెండింతలు. అయితే 2030 నాటికి దీన్ని రూ.100 లోపు తేలికగా ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అలానే, ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం భారత్లో ఇంకా తక్కువ స్థాయిలో ఉంది. ఎలక్ట్రోలైజర్ల తయారీలో ఆధారపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ విభాగంలో స్వదేశీ ఆవిష్కరణలు పెరగాలి.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు, గరిష్ఠంగా ప్రైవేట్ రంగం భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడుల రాకకు అనుకూలమైన విధానాలు, విద్యుత్ వినియోగ ధరల్లో ఊరట, మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటివి చురుకుగా జరగాలి. ముఖ్యంగా పరిశోధన సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో దేశీయంగా ఎలక్ట్రోలైజర్ తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయడం కీలకం. అంతేకాక, హైడ్రోజన్ స్టోరేజ్, రవాణా, భద్రత ప్రమాణాలపై ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఒక పెద్ద లోపంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టుల ముందుకెళ్లడాన్ని అడ్డుకుంటోంది. దీనిపై పరిశోధనా సంస్థలు వెంటనే చొరవ తీసుకోవాలి. ఈ హరిత హైడ్రోజన్ మిషన్పై విమర్శలు కూడా కొంత తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీన్ని మరొక "పబ్లిసిటీ డ్రైవ్"గా మార్చకుండా, ప్రామాణిక చర్యలతో, బాధ్యతాయుతమైన అమలుతో ముందుకు నడిపించాలి. లేకపోతే, ఇదీ అనేక శుద్ధవాయు కల్మషంగా మిగిలే ప్రభుత్వ ప్రకటనల కోవలో చేర్చబడే ప్రమాదం ఉంది. మొత్తానికి, హరిత హైడ్రోజన్ మిషన్ భారతదేశానికి శక్తి స్వావలంబనతో పాటు వాతావరణ న్యాయం అందించే దిశగా ఒక ప్రగతిశీల అడుగు. కానీ, ఇది కేవలం వాగ్దానాల శ్రేణిగా మిగిలిపోవాలంటే కాదు – దృఢ సంకల్పంతో, వ్యూహాత్మక ప్రణాళికలతో, సమన్విత చర్యలతో దీనిని కార్యరూపం దిద్దాలి. అప్పుడే దేశం కార్బన్–రహిత భవిష్యత్తు వైపు సుస్థిరంగా పయనిస్తుంది. అందుకోసం కేంద్రం, రాష్ట్రాలు, పరిశ్రమలు – అంతా ఒక్కటై ముందుకు రావాలి.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
11.5.2025

# సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్



07 మే రోజున తొలి గడియల్లో రాత్రి 1:44 గంటల ప్రాంతంలో భారత ఆర్మీ–వైమానిక దళాలు కలిసి చేసిన వైమానిక దాడిలో పాకిస్థాన్/పిఓకె ప్రాంతీల్లేని ఉగ్రవాద స్థావరాలపై "ఆపరేషన్ సింధూర్" పేరుతో ఖచ్చితత్వంతో బాంబు వేయడంతో ఆ స్థావరాలు నేలమట్టం కావడం, 70కి పైగా ఉగ్రవాదులు మరణించడం జరిగింది. 25 నిమిషాల్లో పాక్ ఫినిష్ అయ్యింది. ఇది అంతం కాదని, ఆరంభమే అని పాక్కు అర్థమైంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం యుద్ధ సమయంలో సరిహద్దు ప్రాంతాల ప్రజలు రాబోయే విపత్తులకు ఎలా స్పందించాలో స్పష్టంగా తెలియజేయడానికి పౌర సమాజానికి "పౌర రక్షణ" లేదా "సివిల్ డిఫెన్స్" లేదా "స్వయం రక్షణ" మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసిన విషయం మనకు తెలుసు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన సరిహద్దుల్లోని 244 జిల్లాల్లో ఈ మాక్ డ్రిల్ తప్పనిసరిగా నిర్వహించాలని, ఈ ప్రత్యేక శిక్షణలో స్థానిక ప్రభుత్వ సివిల్ డిఫెన్స్ వ్యవస్థతో పాటు ఎన్జీఓలు, యువకులు, పౌర సమాజం, విద్యార్థులు, ఎన్సిసి కెడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సౌట్స్ అండ్ గైడ్స్, హోంగార్డులు పాల్గొనాలి కూడా సూచించారు. శత్రువులు భూతల లేదా వైమానిక దాడి చేసినపుడు ప్రజలు తమను తామే ఎలా రక్షించుకోవాలో తెలిపే కనీస సివిల్ డిఫెన్స్ శిక్షణను కార్యశాల రూపంలో నిర్వహించనున్నారు. పౌర రక్షణను నేడు డిజాస్టర్ మేనేజ్మెంట్ అని కూడా అంటున్నాం.

**యుద్ధ సమయ విపత్తు నిర్వహణ అంటే:** ప్రకృతి విపత్తులు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు, అంతర్గత ఘర్షనలు, యుద్ధాలు లాంటి అత్యవసర సందర్భంలో పౌర రక్షణ పాత్ర ప్రధానమైనదిగా నిలుస్తుంది. యుద్ధం ఉద్దేశం శత్రువులపై మన రక్షణ బలగాలు, ప్రజలు అందరూ కలిసి జాతి పిడికిలి బిగించి వారి మనోస్థైర్యాన్ని ప్రదర్శించడం, కనిష్ట ఆస్తి ప్రాణ నష్టాలతో తక్కువ సమయంలోనే శత్రువును మట్టికరిపించమే. "వన్ బులెట్ వన్ ఎనిమీ" అనే నినాదమే భూతల సైనికుల ఊపిరి. యుద్ధ సమయంలో ఎదు–రయ్యే ప్రతికూలతలను ప్రజలు కూడా ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకోవడాన్ని సివిల్ డిఫెన్స్ లేదా పౌర రక్షణ లేదా స్వయం రక్షణ అంటాం. అనగా "ప్రజలే ప్రజలను కాపాడడం" అని అర్థం చేసుకోవాలి. పౌర రక్షణలో ప్రజలతో పాటు జిల్లా స్థాయి సివిల్ డిఫెన్స్ ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థలు, స్థానిక పాలనా యంత్రాంగాలు సమైక్యంగా శత్రు దాడులకు స్పందించి, తమ ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవడం జరుగుతుంది. పౌర రక్షణ ప్రధాన ఉద్దేశాల్లో ప్రాణాలు కాపాడుకోవడం, ఆస్తి నష్టాలను తగ్గించుకోవడం, సాధారణ జన జీవనం కొనసాగేలా చర్యలు తీసుకోవడం, పౌర సమాజంలో ధైర్యాన్ని నింపడం, అంతర్గత భద్రతను కాపాడుకోవడం, గాయపడిన వారికి ప్రథమ చికిత్సలు చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం లాంటివని వస్తాయి.

**శత్రు వైమానిక దాడి చేసిన సమయంలో పౌర రక్షణ వ్యవస్థ:**


శత్రువులు వైమానిక దాడి చేసే అవకాశం ఉందని అంచనా వేసినపుడు ఆ ప్రాంత ప్రజలకు స్థానిక సివిల్ డిఫెన్స్ యంత్రాంగం హెచ్చరికలు చేయడం జరుగుతుంది. శత్రు వైమానిక దాడి జరిగినపుడు దాడి పూర్వం, దాడి సమయంలో, దాడి జరిగిన వెంటనే, దాడి పూర్తి అయినట్లు సాధారణ జనజీవనం కొనసాగించుకోవచ్చంటూ నాలుగు రకాల ఏయిర్ రైడ్ వార్నింగ్స్ ఇస్తారు. దాడి ముందస్తు ప్రిసిమినరీ సూచనగా "యెల్లో (పసుపు) – ఏయిర్ రెయిడ్ మెసేజ్", దాడి సమయంలో ప్రజల స్వయంరక్షణ స్పందనను కోరుతూ "రెడ్ – ఏర్ రైడ్ మెసేజ్", వైమానిక దాడి పూర్తి అయినట్లుగా "గ్రీన్ – ఏర్ రైడ్ మెసేజ్", ప్రజలు తిరిగి తమ తమ సాధారణ పనులకు ఉపక్రమించే విధంగా "వైట్ – ఏర్ రైడ్ మెసేజ్" ఇవ్వబడుతుంది. శత్రువులు వైమానిక దాడి చేసినపుడు ఆ దాడిలో కనిష్ట ఆస్తిప్రాణ నష్టాలతో బయట పడడానికి పలు పద్ధతులను సివిల్ డిఫెన్స్ శిక్షణ నేర్పుతుంది. మనం బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సైరన్ మోగిన వెంటనే నేలపై పడుకొని ఛాతీ నేలకు తగలకుండా ఉండి పోవాలి. కారులో ప్రయాణించే వారు హెచ్చరిక రాగానే వాహనం దిగి నేలపై పడుకోవాలి. సినిమా హాల్లో ఉన్న వారు వారి వారి స్థానాల్లో కూర్చొని ఉండాలి మార్కెట్ లాంటి ప్రదేశాల్లో ఉన్నపుడు బయటకు రావడం లేదా సురక్షిత ప్రాంతాలకు మారడం మంచిది. ఇలా వైమానిక దాడి జరిగితే పౌరులు ఏ విధంగా స్పందించాలో తెలుపుతుంది సివిల్ డిఫెన్స్ ట్రేనింగ్. యుద్ధంలో ప్రత్యక్షంగా రక్షణ దళాలు పాల్గొంటాయి. భూతల సైనికులు శత్రువుల గుండెల్లో బుల్లెట్లు దించుతూ ముందుకు సాగుతారు. మన వైమానిక దళాలు శత్రువులపై ఏయిర్ రైడ్ చేసి వారి స్థావరాలను విధ్వంసం చేస్తాయి. మన నావికా దళాలు శత్రువులకు ఆయువు పట్టుగా నిలుస్తున్న పోర్టులు, ఇతర వ్యూహాత్మక కేంద్రాలను ధ్వంసం చేస్తాయి. మనకు గర్వకారణమైన త్రివిధ దళాలతో పాటు ప్రతి భారతీయ పౌరుడు కూడా సివిల్ డ్రస్లో ఉన్న సైనికులను భావించాలి. యుద్ధ సమయంలో మనదైన బాధ్యతలను విధిగా నిర్వహించాలి. ప్రభుత్వం, పోలీసులు, సైనికులు వచ్చి మనకు రక్షణ కవచంగా నిలిచే అవకాశం ఉండదని గమనించి, ఆయా సమయాల్లో పౌర రక్షణ దళాలుగా సగర్వంగా భరతమాత రక్షణలో భాగస్వాములు కావాలి. భయం గుప్పిట్లో నక్కిన పాక్ గుంట నక్కను సింహగర్జన చేసి ఉచ్చ పోయిద్దాం.

**జై జవాన్ : జై కిసాన్ : జై హిందుస్థాన్**

**కెప్టెన్ : బుర్ర మధుసూదన్ రెడ్డి, ఎన్సిసి కంపెనీ కమాండర్ (రి), 9949700037**

# పిల్లల అందమైన చేతిరాత కోసం

కొంతమంది పిల్లల చేతిరాత ముత్యాల్లా కనిపిస్తుంది. అవి పెన్నుతో లేదా పెన్సిల్తో కాకుండా నేరుగా టైప్ చేసినట్లు అనిపిస్తుంది. అదే సమయంలో, కొంతమంది పిల్లల చేతిరాతను అర్థం చేసుకోవడం కష్టం. చాలా కష్టపడితేనే వారి చేతి రాత అర్థం చేసుకోగలం. ఇలాంటి పిల్లలు బాగా చదివినా చేతిరాత కారణంగా పరీక్షలు మంచి మార్కులు తెచ్చుకోలేరు. మీ పిల్లల చేతిరాత కూడా ఇలానే ఉంటే వారిని తిట్టే బదులు కొన్ని చిట్కాలు ఫాలో అయితే మంచిది. ఇప్పటికే వేసవి సెలవులు ప్రకటించారు. ఈ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. చేతిరాత పరీక్షల్లో మార్కులపై ప్రభావం చూపిస్తుంది. అందమైన చేతి రాత ఉంటే కెరీర్ పరంగా కూడా మంచి భవిష్యత్తు ఉంటుంది. చిన్నప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తే హ్యాండ్ రైటింగ్ బాగుంటుంది. ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. అందుకే, పిల్లలకు తల్లిదండ్రులు హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ నేర్పించాలి. పిల్లలు మంచి చేతి రాత నేర్చుకోవడానికి సమ్మర్ హాలిడేస్ మంచి ఆప్షన్. చిన్నారుల్లో హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ డెవలప్ చేయడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.



**పిల్లల చేతిరాత సరిగ్గా లేకపోవడానికి కారణాలు :**
మోటార్ నైపుణ్యాలు సరిగ్గా లేకపోవడం ( చేతుల వేళ్ల సామర్థ్యం పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం) పెన్ను లేదా పెన్సిల్ను తప్పుగా పట్టుకోవడం, పిల్లలు త్వరగా రాయడానికి ప్రయత్నించేటప్పుడు అక్షరాలకు సరైన ఆకృతిని ఇవ్వలేరు., సరైన అభ్యాసం లేకపోవడం వల్ల చేతిరాత సరిగ్గా ఉండదు. కొన్ని సార్లు దృష్టి లోపం వల్ల కూడా ఇలా జరగవచ్చు. అయితే, కొన్ని చిట్కాలతో ఈ సమస్యల్ని పరిష్కరించవచ్చు.

**కూర్చునే విధానం :** పిల్లలు రాసేటప్పుడు ఎలా కూర్చుని రాస్తున్నారో (ఏ భంగిమ) గమనిస్తేమంచిది. కొందరు చిన్నారులు పుస్తకాలపై పూర్తి వాలిపోయి రాస్తుంటారు. మరికొందరు పిల్లలు మోచేతులపై పడుకొని నోటి బుక్స్ను రాస్తారు. తల్లిదండ్రులు ఈ విషయంపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వెన్నెముక స్ట్రైట్ అండ్ స్టిఫ్గా ఉండేలా పిల్లల్ని కూర్చోనిస్తే బెటర్. కాళ్లు నేలకు సరిగే తాకేలా మార్పులు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పిల్లల్లో హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ మెరుగుపడే అవకాశం ఉంటుంది. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల మరింత ఎక్కువగా ఫోకస్ పెట్టే అవకాశం ఉంది.

**పెన్సిల్ లేదా పెన్ను పట్టుకునే తీరు :** పెన్సిల్, పెన్ను పట్టుకునే తీరునే బట్టి హ్యాండ్ రైటింగ్ ఉంటుంది. కొందరు పిల్లలు పెన్సిల్పై ఎక్కువగా ఒత్తిడి పెట్టి రాస్తారు. మరికొందరు ఒత్తిడి పెట్టరు. పెన్సిల్ లేదా పెన్నుపై ఎక్కువ ఒత్తిడి పెడితే.. రైటింగ్ స్పీడ్ తగ్గుతుంది. వేళ్లు కూడా నొప్పి పుడతాయి. దీంతో పిల్లలు అలసిపోతారు. కాబట్టి పెన్సిల్, పెన్నును తేలికగా పట్టుకునేలా చూడండి. ఇలా చేయడం వల్ల రైటింగ్ ఫ్లో మెరగవుతుంది. అందమైన చేతి రాత వచ్చేందుకు తోడ్పడుతుంది. పిల్లల ప్రాక్టీస్ కోసం మెకానికల్ పెన్సిల్స్ వాడొచ్చు. కలర్స్ వేయడం, డ్రాయింగ్ చేయించడం వంటివి వేళ్లకు ఫ్లెక్సిబిలిటీని తీసుకొస్తాయి. ఈ చిట్కాలతో మీ పిల్లల చేతిరాత అందంగా ఉంటుంది.

**షెడ్యూల్ చేయండి :** సమ్మర్ హాలీడేస్లో పిల్లల హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ కోసం ఓ షెడ్యూల్ రెడీ చేస్తే బాగుంటుంది. రోజు మొత్తం కాకుండా.. ఏదో ఓ సమయం కేటాయిస్తే బాగుంటుంది. పిల్లలు కూడా రిలాక్స్ అవుతారు. షెడ్యూల్ టైంలో పిల్లలు చేత రోజూ ప్రాక్టీస్ చేయించడం వల్ల చేతి రాత దానంతటంట అదే ఇంప్రూవ్ అవుతుంది. ప్రతి రోజు ఇలా ప్రాక్టీస్ చేయిస్తే పిల్లలకు కూడా హ్యాండ్ రైటింగ్పై ఎక్కువ ఆసక్తి పెరుగుతుంది.

**రైటింగ్ స్పీడ్ :** అందమైన చేతి రాతకు రైటింగ్ స్పీడ్ అన్నది కూడా ముఖ్యం. పిల్లలు రైటింగ్ స్పీడ్ ఎలా ఉందో తల్లిదండ్రులు గమనించాలి. స్పీడ్గా రాసే ప్రయత్నంలో హ్యాండ్ రైటింగ్ స్టైల్ గాడి తప్పే అవకాశం ఉంది. మరీ స్లోగా రాసినా చేతి రాత కుదరదు. మీ పిల్లలు ఏ స్పీడుతో రాస్తున్నారో గమనిస్తే మంచిది. పిల్లలు రాయడం పూర్తయ్యాక వారితోనే రాసింది చదివించాలి. దీంతో.. వాళ్ల తప్పుల్ని వారి చేతనే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇది హ్యాండ్ రైటింగ్ క్వాలిటీని మెరుగుపరుస్తుంది. రైటింగ్ స్పీడ్లో నిలకడ అలవాటు అవుతుంది.

పిల్లల వేళ్ల సామర్థ్యం పెంచడానికి కొన్ని సరదా చిట్కాలు ఫాలో అవ్వచ్చు చాప్ స్టిక్స్తో చిన్న చిన్న వస్తువులు(వేరు శెనగలు, మినుములు) తీయమని చెప్పండి. ఇది వేళ్ల పట్టును బలపరుస్తుంది. లి పిల్లలకు మంచి పెన్ను, పెన్సిల్ ఇవ్వాలి. అంటే క్వాలిటీగా ఉండాలి. అయితే, నాసిరకమైన పెన్సిల్స్, పెన్నులు వాడితే అవి విరిగిపోతుంటాయి. దీంతో.. పిల్లలు చేతిరాతపై దృష్టి పెట్టలేరు. వాళ్ల మూడ్ స్వింగ్ అయిపోతుంది.

ఫింగర్ పెయింటింగ్, స్కెచింగ్ లేదా ట్రేసింగ్ వంటి పనులు చేయించండి. దీంతో పిల్లల వేళ్ల బలం పెరుగుతుంది.

లెగో, బ్లాక్ బిల్డింగ్ లేదా చిన్న బొమ్మలతో ఆడించడం కూడా మంచి ఆప్షన్. రంగు కాగితంపై గీతలు గీయండి. ఆపై వాటిని పిల్లలతో కత్తిరించండి. ఇలా చిన్న చిన్న పనులతో వారి మోటార్ నైపుణ్యాల్ని మెరుగుపర్చవచ్చు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం అనుబంధం
11.5.2025




తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'టెన్ అవర్స్' ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇళయరాజా కలియపెరుమాళ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో సిబిరాజ్ ప్రధాన పాత్రలో నటించారు. గజరాజ్, దిలీపన్, జీవా రవి, శరవణ సుబ్బయ్య, రాజ్ అయ్యప్ప లాంటి నటులు సపోర్టింగ్ రోల్స్ లో కనిపించారు. ఈ చిత్రం 2025 ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదల కాగా, మే 9 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఈ తమిళ క్రైమ్ డ్రామా తెలుగు ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ :**

టెన్ అవర్స్ మూవీ స్టోరీ మొత్తం ఒకే నైట్ లో జరుగుతుంది. రాత్రి పూట ఒక బస్సులో జరిగే మర్డర్ మిస్టరీ చుట్టూ తిరిగే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఈ మూవీ. ఇన్స్పెక్టర్ కాస్ట్రో (సిబిరాజ్) ఈ కేసును విచారిస్తాడు. ఒక యువతి కిడ్నాప్ కేసు తో పాటు చెన్నై–కోయంబత్తూర్ ఓవర్నైట్ బస్సులో జరిగిన మర్డర్ కేసును పరిష్కరించడానికి అతని దగ్గర ఉండే టైమ్ కేవలం 10 గంటలు. అయితే ఈ 2కేసులకు ఒకదానితో ఒకటి లింకు ఉందని హీరో అనుమానిస్తాడు. ఇంతకీ ఆ అమ్మాయి కిడ్నాప్ కేసు ఏంటి? బస్సులో జరిగిన మర్డర్ కేసు కు, దాని లింక్ ఏంటి? హీరో కేవలం పది గంటల్లో ఈ రెండు కేసులను ఎలా సాల్వ్ చేశాడు? అన్నది స్టోరీ.

**విశ్లేషణ:**

దర్శకుడు ఇళయరాజా కలియపెరుమాళ్ స్క్రీన్ప్లే, ముఖ్యంగా సెకండాఫ్ లో చిత్రాన్ని ఉత్కంఠభరితంగా నడిపిస్తుంది. 1 గంట 58 నిమిషాల తక్కువ రన్టైమ్ ఉండడం అన్నది ఈ మూవీ ప్లస్ పాయింట్స్. ల్యాగ్ లేకుండా కథను నడిపించారు. కానీ సినిమా ఎక్కువ సమయం ఫ్లాష్బ్యాక్లు, ఇంటరాగేషన్ సన్నివేశాలతో నడవడం, అందులోని కొన్ని సీన్లను ప్రేక్షకుల మీద బలవంతంగా రుద్దినట్టు అన్పిస్తుంది. ఏదేమైనా సెకండాఫ్ గ్రిప్పింగ్ గా ఉంది.
సిబిరాజ్ ఇన్స్పెక్టర్ కాస్ట్రోగా చక్కటి నటన కనబరిచాడు. అతను సూపర్ కాప్గా కాకుండా%ా% తప్పులు చేస్తూనే, కష్టపడి కేసును పరిష్కరించే పోలీస్ పాత్రలో ఒదిగిపోయాడు.
కానీ సినిమాలో మిగతా పాత్రలు ఎందుకు ఉన్నాయో కూడా అర్థం కాదు. సిబిరాజ్ తప్ప, ఇతర పాత్రలు (ముఖ్యంగా సస్పెక్టు) గుర్తుండి పోయే స్థాయిలో లేవు. వారి మోటివ్ కూడా స్ట్రాంగ్ గా అన్పించదు. విలన్ రివీల్, క్రైమ్ మోటివ్ ప్రేక్షకులపై ఆశించిన ఎఫెక్ట్ను చూపలేదు. అంతేకాదు క్లైమాక్స్ ప్రిడిక్టబుల్ గా ఉండడం అనేది థ్రిల్లర్ మూవీ లవర్స్ ను నిరాశపరిచే అంశం. జై కార్తిక్ సినిమాటోగ్రఫీ బస్సు, హైవే సన్నివేశాలను విజువల్గా ఆకర్షణీయంగా చిత్రీకరించింది. రాత్రి వాతావరణాన్ని బాగా క్రియేట్ చేశారు. కెఎస్ సుందరమూర్తి బ్యాక్గ్రౌండ్ స్కోర్ మంచి సస్పెన్స్ను క్రియేట్ చేసింది. లారెన్స్ కిషోర్ ఎడిటింగ్ స్మూత్గా ఉంది. నిర్మాణ విలువలు పర్లేదు.

**పాజిటివ్ పాయింట్స్:** స్క్రీన్ప్లే, సిబిరాజ్ నటన, సినిమాటోగ్రఫీ బ్యాక్గ్రౌండ్, ఎడిటింగ్
**నెగెటివ్ పాయింట్స్ :** సపోర్టింగ్ క్యారెక్టర్లు, ప్రిడిక్టబుల్ క్లైమాక్స్

**చివరగా**

అంచనాలు లేకుండా ఓసారి చూడగలిగే క్రైమ్ థ్రిల్లర్ ఈ మూవీ. ముఖ్యంగా సెకండాఫ్ కోసం.




స్టార్ హీరోయిన్ సమంత నిర్మాతగా మారి 'శుభం' అనే సినిమా చేసింది. సమంత పేరు మీదే మార్కెటింగ్ అయిన ఈ సినిమా.. ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి.

**కథ :**

భీమునిపట్నం అనే కుగ్రామం. అక్కడ కేబుల్ టీవీ ఆపరేటర్ గా పనిచేస్తూ ఉంటాడు శ్రీను (హర్షిత్ రెడ్డి). తన స్నేహితులు (గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరీ) తో కలిసి ఎంజాయ్ చేస్తుంటాడు శ్రీను. అయితే వీరి భార్యలు అయినటువంటి శ్రీవల్లి, ఫరీదా, గాయత్రి (శ్రీయా కొంతం, శ్రావణి లక్ష్మీ, శాలిని కొండెపూడి)కి సీరియల్ పిచ్చి. ముఖ్యంగా జన్మజన్మల బంధం అనే సీరియల్ ను తెగ చూస్తూ ఉంటారు. ఆ సీరియల్ టెలికాస్ట్ అయ్యే టైంలో ఎవరైనా వారిని డిస్టర్బ్ చేస్తే.. వాళ్ళ అంతు చూడనిదే ఊరుకోరు. అసలు వీళ్ళు ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారు. ముఖ్యంగా సీరియల్ టెలికాస్ట్ అయ్యే టైంలోనే ఎందుకు అంత వైల్డ్ గా మారిపోతున్నారు? వాళ్లకి ఏమైంది? మధ్యలో మాయ మాత ( సమంత రూత్ ప్రభు) పాత్ర ఏంటి? ఆమె శ్రీను అండ్ ఫ్రెండ్స్ కి ఎలాంటి సాయం చేసింది? చివరికి 'శుభం' కార్డు కరెక్ట్ గా పడిందా? వంటి ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :**

సమంత నిర్మాతగా మారి చేసిన మొదటి సినిమా ఇది. సో డౌట్ లేకుండా ఈ సినిమాకి యూ.ఎస్.పి ఆమెనే. సెకండ్ ఇన్నింగ్స్ లో హీరోయిన్ గా చేస్తున్నప్పుడు కథల విషయంలో సమంత ఎలా ఆలోచిస్తూ వచ్చిందో.. నిర్మాతగా మారినప్పుడు కూడా ఆమె అలాగే ఆలోచిస్తూ వస్తుంది అని చెప్పాలి. మొదటి సినిమా కోసం ఆమె ఎంపిక చేసుకున్న పాయింట్ కొత్తగా ఉంది. అదే విధంగా ఎంటర్టైనింగ్ గా ఉంది. హర్రర్ జోనర్ సినిమాలు అంటే రొటీన్ అనే ముద్ర పడిపోయింది. అయితే దానికి సరికొత్త డెఫినిషన్ చెప్పాడు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల. అతను ఎంపిక చేసుకున్న పాయింట్.. అలాగే దాని చుట్టూ అల్లిన కామెడీ ట్రాక్స్ మెప్పించే విధంగా ఉన్నాయి.
ఫస్ట్ హాఫ్ అంతా చాలా ఫన్నీగా అయిపోయింది. కాకపోతే సెకండాఫ్ లో కొన్ని సీన్లు రిపీట్ అవుతున్న ఫీలింగ్ కలుగుతుంది. క్లైమాక్స్ ఊహించినట్టే ఉన్నా.. ఫైనల్ గా టైటిల్ కి ఇచ్చిన జస్టిఫికేషన్ అభినందనీయం. కథలో నోవాలిటీ ఉంది. ఆకట్టుకునే హాస్యం కూడా ఉంది. కాకపోతే ఇది అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమా అని చెప్పలేం. మెయిన్ పాయింట్ కి కనెక్ట్ అవ్వకపోతే.. చివరి వరకు ట్రావెల్ చేయడం కష్టం. అయితే టెక్నికల్ గా ఈ సినిమాని ఏమాత్రం తగ్గకుండా తీశారు సమంత అండ్ టీం. కథకి ఎంత అవసరమో ఏది అవసరమో ఎక్కడా తగ్గకుండా చూసుకున్నారు. మృదుల్ సేన్ సినిమాటోగ్రఫీ ఓకే. ధర్మేంద్ర కాకరాల ఇంకాస్త పోర్షన్ ను ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది.

**నటీనటుల విషయానికి వస్తే**

హీరోలుగా చేసిన హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరీ నేచురల్ గా పెర్ఫార్మ్ చేశారు. మనకి ఎక్కువగా తెలియని మొహాలు కావడంతో క్యారెక్టర్స్ తో ట్రావెల్ అయ్యే అవకాశం దక్కింది. శ్రీయా కొంతం, శ్రావణి లక్ష్మీ, శాలిని కొండెపూడి కూడా చూడటానికి చక్కగా ఉన్నారు. భయపెట్టే రేంజ్లో నవ్వించి తమ టాలెంట్ చూపించారు. వంశీధర్ గౌడ్ పాత్ర బాగుం ది. సమంత పాత్ర.. సినిమాని మరింతగా పబ్లిసిటీ చేసుకోవడానికి ఉపయోగ పడింది అని చెప్పాలి.అంతకు మించి ఆమె పాత్రకి పెద్దగా మెరుపులు లేవు.

**ప్లస్ పాయింట్స్ :** ఫస్ట్ హాఫ్, కాన్సెప్ట్, కామెడీ, రన్ టైం
**మైనస్ పాయింట్స్ :** సెకండాఫ్ లో వచ్చే సాగదీత, రిపీటెడ్ సీక్వెన్సులు

**మొత్తంగా..**

'శుభం' పెద్దగా అంచనాలు పెట్టుకోకుండా వెళ్తే..ఓ సెక్షన్ ఆఫ్ ఆడియన్స్ కి నచ్చుతుంది. అలా అని పూర్తిగా థియేట్రికల్ మూవీ అని చెప్పలేం. ఇలాంటి సినిమాలు ఓటీటీకి కరెక్ట్ గా సెట్ అవుతాయి. కానీ సమంత కూడా సినిమాలో




భాస్కర్ మౌర్య దర్శకత్వంలో వచ్చిన సోషల్ డ్రామా 'ముత్తయ్య'. ఇందులో సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం ఓటీటీలో మే 1న డైరెక్టర్ గా స్ట్రీమింగ్ కు వచ్చేసింది. సినిమా మొత్తం ఓ ముసలోడికి ఉన్న సినిమా పిచ్చి చుట్టూ తిరుగుతుంది. మరి ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ**

'ముత్తయ్య' కథ తెలంగాణలోని వనపర్తి సమీపంలో ఉన్న ఒక చిన్న గ్రామంలో నడుస్తుంది. ముత్తయ్య (సుధాకర్ రెడ్డి) 70 ఏళ్ల వృద్ధుడు. అతనికి ఓ ఎకరం భూమి ఉంటుంది. వ్యవసాయంతో పాటు గ్రామంలో చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తాడు. ఈ ముసలాడికి ఉన్న డ్రీమ్ ఒక్కటే సినిమాల్లో నటించి, తనను తాను వెండితెరపై చూసుకోవడం. యవ్వనంలో హైదరాబాద్లో సినిమా అవకాశాల కోసం ప్రయత్నించి విఫలమైన ముత్తయ్య%ా% ఇప్పుడు గ్రామంలో నాటకాలు వేస్తూ, సినిమాలు చూస్తూ ఉంటాడు. ఇక ఈ ముసలాడికి తోడు మల్లి (అరుణ్ రాజ్) అనే మెకానిక్. అతనితో సినిమాల గురించి చర్చిస్తూ రోజులు గడుపుతాడు. ఈ నేపథ్యంలోనే ముత్తయ్య తన కలను నెరవేర్చుకోవడానికి ఒక షార్ట్ ఫిల్మ్ తీయాలని నిర్ణయించుకుంటాడు. దాని కోసం భూమిని కూడా అమ్మాలని ప్లాన్ చేస్తాడు. కానీ అతని కొడుకు (పూర్ణ చందర్) మాత్రం ఒప్పుకోడు. అసలే ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న ఆ ఫ్యామిలీలో ముత్తయ్య ఆలోచన వల్ల గొడవలు మొదలవుతాయి. మరి సినిమాల్లో నటించాలనే ముత్తయ్య కల నెరవేరిందా? అతని సినిమా ప్రయాణంలో ఎదురయ్యే అడ్డంకులు ఏమిటి? చివరికి ఏమయ్యింది ? అనేది కథ.

**విశ్లేషణ**


ఈ సినిమా ద్వారా 'కలలను నిజం చేసుకోవడానికి వయసు అడ్డు కాదు' అనే సందేశాన్ని ఇవ్వాలనుకున్నాడు డైరెక్టర్. భాస్కర్ మౌర్య తన తొలి చిత్రంలో గ్రామీణ లైఫ్ స్టైల్ ను సహజంగా చిత్రీకరించడంలో విజయవంతమయ్యాడు. అయితే కథనాన్ని మరింత ఆకర్షణీయంగా మలచడంలో కొంత తడబాటు కనిపిస్తుంది. సినిమా మొదటి సగం చాలా నెమ్మదిగా సాగుతుంది. కొంతమంది ప్రేక్షకులకు బోర్ కొట్టవచ్చు. రెండవ సగం కొంత వేగం పుంజుకున్నప్పటికీ స్క్రీన్ప్లే మరింత టైట్గా ఉంటే బాగుండేది. ముత్తయ్య కలల వెనుక భావోద్వేగ బరువును పూర్తిగా చూపించడంలో స్క్రీన్ ప్లే కొంతవరకు తడబడింది. ప్రేక్షకులను ఇక్కడ ఎమోషనల్ గా కనెక్ట్ చేయడంలో డైరెక్టర్ ఫెయిల్ అయ్యాడు. మందు చుట్టూ తిరిగే కొన్ని సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియన్స్కు ఇబ్బందికరంగా అనిపించవచ్చు.
'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి ముత్తయ్య పాత్రలో అద్భుతంగా నటించారు. అతని సహజమైన నటన, డైలాగులు పాత్రకు ప్రాణం పోశాయి. మల్లి పాత్రలో అరుణ్ రాజ్ సుధాకర్ కు సమానంగా నిలిచాడు. వారి స్నేహయివాదనలు, గొడవలు, ఒకరినొకరు సపోర్ట్ చేసుకోవడం సినిమాకు హైలైట్. ఈ ఇద్దరి కెమిస్ట్రీ కడుపుబ్బా నవ్విస్తుంది. పూర్ణ చందర్ (కొడుకు), మౌనిక బొమ్మ (కోడలు) తదితరులు ఫర్వాలేదు అన్పించారు.
దివాకర్ మణి సినిమాటోగ్రఫీ గ్రామీణ తెలంగాణ అందాన్ని అద్భుతంగా బంధించింది. కార్తీక్ రోడ్రిగేజ్ నేపథ్య సంగీతం సన్నివేశాల భావోద్వేగాన్ని సమర్థవంతంగా పెంచింది. గ్రామీణ వాతావరణానికి తగ్గట్టుగా సంగీతం సాఫ్ట్గా, ఎర్తీగా ఉంది. తెలంగాణ స్థానిక యాసలో రాసిన డైలాగ్స్ చాలా సహజంగా, కామెడిగా ఉన్నాయి. ముత్తయ్య, మల్లి మధ్య జరిగే డిస్కషన్, ముఖ్యంగా సినిమాల గురించి చర్చించే సన్నివేశాలు నవ్వు తెప్పిస్తాయి. సాయి మురళి మొదటి సగంలో కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది. నిర్మాణ విలువలు సాధారణంగా ఉన్నాయి.

**ప్లస్ పాయింట్స్:** నటీనటుల నటన, సినిమాటోగ్రఫీ, సంగీతం, డైలాగ్స్, కామెడీ
**మైనస్ పాయింట్స్:** స్లో పేస్, ఎమోషనల్ డెప్త్ లేకపోవడం, ఎడిటింగ్, ప్రొడక్షన్ వాల్యూస్

**చివరగా**

'ముత్తయ్య' ఒక సున్నితమైన, నెమ్మదిగా సాగే కథ. 'బలగం', 'కేరాఫ్ కంచరపాలెం' వంటి సినిమాల అభిమానులు తప్పక చూడాల్సిన సినిమా

సూర్య
www.suryaa.com
11.5.2025



# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## 11.5.2025 నుంచి 17.5.2025 వరకు

గమనిక: గోచారఫలాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు



### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలోజీవిత భాగస్వామి అభివృద్ధి, వ్యక్తిగత వృత్తి మొదలైన వాటి కొరకుఅనుకోని ఖర్చులు, ఆలోచనలు, నూతన పరిచయాలు, మైత్రి బంధాలు బలపడతాయి. దూర ప్రదేశాలలో వ్యాపార విస్తరణ అంశాలలో ఆలోచనలు. ఆర్థిక సంబంధమైన అంశాలలో ఆలోచనలు అనుకూలం. వారం మధ్యలో ఆరోగ్య, ప్రయాణ, సంబంధ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యమైన పనులు వాయిదా పడే అవకాశం ఉంది. రోగ నిరోధక శక్తి విషయంలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబ సంబంధ వ్యవహారాల్లోనూ, మాటలలో ఉద్వేగం కోపాన్ని నియంత్రించుకోవాలి. స్వార్థపూరితమైన ఆలోచనల వల్ల ఆత్మీయులు దూరంపెట్టే అవకాశం ఉంది. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య విషయంలో, పోటీ పరీక్షలలో మిశ్రమ ఫలితాలు. వారాంతంలో వృత్తిలో అధిక బాధ్యతలు. శ్రమ గౌరవం పెరుగుతుంది.



### వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలోబంధువులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. ఆధ్యాత్మిక ప్రయాణాలు, గురు వుల యొక్క సహకారం, ఆశీస్సులు, మధ్యలో నూతన స్నేహ సంబంధాలు, మైత్రి బంధాలు బలపడతాయి. ఆరోగ్యం, ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. శ్రమ వ్యక్తిగత అభివృద్ధి కొరకు ప్రయత్నాలు అధికంచేస్తారు.నూతన అవకాశాలు. గుర్తింపు, నూతన వాహనాల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక సంబంధమైన లాభం కన్నా, గౌరవం పెరుగుతుంది. వృత్తి విషయాలలో, సంతానం అభివృద్ధి ఆరోగ్య విషయాలలో ఘర్షణ. ఆలోచనలలో అధిక ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. గృహ అలంకార నిమిత్తం, కొత్త పుస్తకాల కొనుగోలు కొరకు, ఇంటిలో రిపేర్ల దృష్ట్యా, ఆకస్మిక ఖర్చులు. నిర్ణయ సామర్థ్యంలో ఇతరుల సహకారం తీసుకోవడానికి ఇష్టము కలుగదు. భాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.



### మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోరుణములు తీసుకునే ప్రయత్నాలు, ఇంతకుముందు మీ దగ్గర రుణములు తీసుకున్న వారు సమయానికి ఇవ్వడంలో జాప్యం. సంతానం అవసరాల నిమిత్తం ఖర్చు. వారి ఆరోగ్య, అభివృద్ధి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ. స్థిరాస్తుల పై పెట్టుబడుల కొరకు ఆలోచనలు అధికం. వృత్తి చేసే ప్రదేశంలో అధిక బాధ్యతలు శ్రమ గౌరవం ఉన్నప్పటికీ అనవసర వ్యక్తుల ప్రవర్తన, జోక్యం చికాకు కలిగిస్తుంది. తల్లిదండ్రుల ఆరోగ్య విషయంలోనూ, దూరవిద్యా, న్యాయ సంబంధ విషయంలోనూ ఖర్చులు అధికంగా ఉంటాయి. అనవసర ఖర్చులు, ఇబ్బంది కలిగించే అలవాట్లకు, వ్యసన పరులైన స్నేహాలకు దూరంగా ఉండటం మంచిది. వారం చివరిలో ఆరోగ్యముకి శ్రద్ధ తీసుకోవాలి, సమయానికి ఆహారము విశ్రాంతి అవసరం. నూతనపెట్టుబడులు, వ్యాపారవిస్తరణలో నూతన పరిచయాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండడం చాలా మంచిది.



### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోతల్లి గారి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు స్తిరాస్తుల, వ్యవసాయ సంబంధ పెట్టుబడుల కొరకు, స్వగ్రామ సందర్శన కొరకు తల్లితో సంప్రదిస్తారు. విద్య సంబంధ మైన విషయాల కొరకు, నూతన విషయాలు గ్రహించుటలో శ్రమ చేస్తారు. విద్యార్థులు జ్ఞాపకశక్తి విషయంలో శ్రీ హయగ్రీవాయ నమః మంత్రం జపించుట మేలు. ఆలోచనలు ప్రతిపాదించుటలో ఆలస్యం కాకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఇతరులకు సహకరించడంలో స్వార్థంతో ఆలోచించడం వలన ఆశించిన లాభాలు తగ్గుతాయి. సంతానం అభివృద్ధి విషయంలోని ఇంతకు ముందు పెట్టుబడులు ఇన్వెస్ట్మెంట్ విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆత్మీయ వ్యక్తులతో విందు వినోదాలు, ఖర్చులు అధికంగా ఉంటాయి. వారికి బహుమానాల కొరకు, ప్రయాణాలు కొరకు అనుకోని ఖర్చులు చేస్తారు.



### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము


వారం ప్రారంభంలో దూర ప్రదేశాలలో ఇంటర్వ్యూలు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యక్తుల సహకారంతో నూతన ఆలోచనలని అమలు పరచడానికి ప్రయత్నాలు చేస్తారు. వృత్తిపరమైన విషయంలో సామర్థ్యాలు పెరుగుతాయి, నిరుద్యోగులకు ఉద్యోగం కొరకు ప్రయత్నం చేసే వారికి అవకాశాలు. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలలో పోటీలలో అనుకున్న ఫలితాలు. స్థిరాస్తుల అభివృద్ధి కొరకు ప్రయత్నాలు సామాన్య ఫలాలు. ఎక్కువ అనవసర ఆలోచనలతో హృదయాందోళన. సంతానముతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. క్రీడారంగంలో ఉండే వాళ్ళు పోటీలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. ఆధ్యాత్మిక ప్రదేశాలు పై దృష్టి, మీ -వారి ఆలోచనలకి సమన్వయం లేకపోవడం వల్ల చికాకులు. ముఖ్యంగా మగ పిల్లలఅభివృద్ధి విషయం లోనూ, స్నేహముల విషయంలోనూ శ్రద్ధ తీసుకుంటూ వ్యసనములకు లోను కాకుండా జాగ్రత్త వహించాలి.



### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో కుటుంబంతో కలిసి చర్చలు, ఆర్థిక సంబంధాలలో ఆలోచనలు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన, దైవ దర్శనం దూర ప్రయాణాలు. వ్యాపార విస్తరణ కొరకు ఆలోచనలు. ఎక్కువ శాతం సోషల్ మీడియా, స్క్రీన్ టైమ్ తో సమయాన్ని వృధా చేసుకోకుండా కంటి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. వారం మధ్యలో స్థిరాస్తులు విషయంలో తోబుట్టువులతో వాదనలకు దూరంగా ఉండాలి. సామర్థ్యం పరాక్రమం పెరుగుతాయి, మిత్ర బృందం సహకరిస్తారు, రహస్య శత్రువులు ఇబ్బంది పెట్టడానికి చేసే ప్రయత్నాల్లో వారి మీద, విజయాన్నిసాధిస్తారు. రోగ నిరోధక శక్తి విషయంలో, బంధుమిత్రులతో జాగ్రత్తలు తీసుకోవాలి. వృత్తి విషయంలో శ్రద్ధ వహించాలి.తండ్రి పెద్దలతో వాదోపవాదాలకు లోను కాకుండా తగిన విధంగా భూవిషయాలలో సలహా సంప్రదింపులతో ముందుకు వెళ్లాలి. విద్యార్థులు పోటీ పరీక్షలు, కృషి చేయాలి.



### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు


వారం ప్రారంభంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, నాయకత్వ లక్షణాలు. ఆరోగ్య విషయం అనుకూలత. కుటుంబ, ఆహార, ఆర్థిక విషయాలలో, కొత్తవ్యక్తులతో వాగ్వాదాలకు, వివాదాలకు దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యుల, ముఖ్యంగా సంతానము ఆరోగ్య, అభివృద్ధి విషయంలోనూ, గృహంలో స్థిరాస్తుల కొరకు లోన్ తీసుకునే విషయంలోనూ దృష్టి సారిస్తారు. ఆత్మీయుల ఆరోగ్య, అభివృద్ధి కొరకు ఉద్వేగంతో కూడిన ఆలోచనలు. దగ్గర ప్రయాణాలకి, మిత్రులతో సంప్రదింపులకు అవకాశం. వృత్తిలో కమ్యూనికేషన్ సమస్యను అధిగమించాలి. జీవిత భాగస్వామితో నిదానంగా వ్యవహరిస్తూ భవిష్య ప్రణాళికలను చర్చిస్తూ నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది. ఉద్వేగంగా తీసుకునే నిర్ణయాల ఆత్మీయ వ్యక్తులకు స్వార్థంగా అనిపించుటచే కొంత ఇబ్బందులకు అవకాశం ఉన్న రీత్యా మాట్లాడేటప్పుడు ఆచితూచి ్త ముందుకు వెళ్లాలి.



### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలోవ్యాపార విస్తరణ, ప్రయాణాలు, భాగస్వామ్య వ్యవహారాల విషయంలో జీవిత భాగస్వామి ఆరోగ్య సంతానము కొరకు ఖర్చులు, షాపింగులు అధికంగా ఉంటాయి. వ్యాపారశ్రమ విశ్రాంతిలోపం కొంత శారీరక నిస్సత్తువ కలిగిస్తుంది. వారం మధ్యలోఉత్సాహంగా నిర్ణయాలు తీసుకుంటారు, ముఖ్యంగా స్థిరాస్తులు అభివృద్ధి కొరకు, విద్యార్థుల విద్యాసంబంధ అంశాలు, ఆకస్మిక లాభాలు ఇంతవరకు ఆగిన ఆర్థిక విషయాలు కొంత ముందుకు సాగుతాయి. వారం చివరిలో వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది, ఇతరుల సహకారం లేకుండానే సొంత నిర్ణయాలు తీసుకుంటారు. తోబుట్టువులతో మంతనాలు. కుటుంబంలోని సభ్యులతో మాట్లాడేటప్పుడు అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి. శారీరక శ్రద్ధ, నూతన భాషలు నేర్చుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు. కొత్త ప్రదేశాలు ఆనందాన్ని కలిగిస్తాయి.



### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాఢ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాఢ 1వ పాదము


వారం ప్రారంభంలో రుణము లభిస్తుంది, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. విజయము సాధించడానికి చేసే కార్యక్రమాలలో శ్రద్ధ. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. నిరుద్యోగులకు నూతన అవకాశాలు, నూతన గృహ వాహన విషయాల కొరకు చేసే ప్రయత్నాలు చాలా అనుకూలంగా ఉంటాయి. వారం మధ్యలో దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో నిర్లక్ష్యం తగదు. అనవసర వృధా ఖర్చుల విషయంలో చూసి వ్యవహరించాలి, న్యాయ సంబంధమైన అంశాల మీద చర్చలు ముందుకు సాగుతాయి. దూరపు ప్రదేశాలలో నూతన అవకాశాలు కలిగించినప్పటికీ నిర్ణయ సామర్థ్యం లోపంతో పూర్తిగా సద్వినియోగం చేసుకోలేరు. చివరిలో ముఖ్యంగా కుటుంబ సభ్యులతో, అందిన ఆర్థిక అంశాలలో, వ్యవహరించే విధానంలో నిదానం అవసరం ఘర్షణతో కూడిన మాటల వల్ల వ్యక్తులతో మాట పట్టింపులు.



### మకరరాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు


వారం ప్రారంభంలో సంతానం యొక్క ఆరోగ్యం, మీసృజనాత్మకత అనుకూలంగా ఉంటాయి. వారం మధ్యలో ఆగుతూ వస్తున్న అభివృద్ధిలో ఆత్మీయులు అనుకున్న వ్యక్తుల స్వార్థ ఆలోచనలు ఇబ్బందిని, ఘర్షణని కలిగిస్తాయి. నిర్ణయ సామర్థ్యంలో, కమ్యూనికేషన్ విషయంలో, ఎదుగుదల సుదీర్ఘ ఆలోచనలు కలిగిస్తాయి. వృత్తి విషయంలో ఆలోచనలు. వృత్తిపరంగా ఊహించని వ్యక్తుల సహకారం కొరకు ఆకస్మిక అవకాశాలు. ఆర్థిక, లాభపరమైన అంశాలలో ఎదురుచూస్తున్న వర్తమానాలు, స్థిరాస్తులు భూములు కొనుగోలు విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, కొత్త వ్యక్తులను, వారి ఆలోచనలను నమ్మే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ అనవసర వ్యయములు, ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వారం చివరిలో భాగస్వామితో కలిసి తీర్థయాత్రలకు ప్రణాళిక.



### కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆత్మ విశ్వాసం కొంత తగ్గుతుంది దూర ప్రయాణములకి అవకాశము, మీఆర్థిక, ఆరోగ్య, రుణములు పోటీలు అంశాలలో పెద్దల యొక్క సలహా, సహకారం ఆశిస్తారు. ముఖ్యంగా తల్లి తండ్రుల ఆరోగ్య, సౌకర్య, అవసరాల కోసం దృష్టి సారిస్తారు. ఉన్నత విద్య కొరకు ఎదురు చూసే విద్యార్థులకి విద్యావిషయా ల్లో, పోటిల్లో కొంత సామాన్య ఫలాలు. ప్రస్తుతం ఉన్న వృత్తిలోబాధ్యతలు, నూతన శ్రమ. కొత్త పనులు, వ్యక్తుల పరిచయాలు. మోసానికి అవకాశములు. జీవిత భాగస్వామికి వృత్తిలో అవకాశములు దూర ప్రదేశముల్లో, మిత్రులు కొల్లీగ్స్‌తో అభిప్రాయ బేధములు రాకుండా వ్యవహారించాలి. గృహ సంబంధ విషయాల్లో ఖర్చులు. పాత ఋణములు, వైరాగ్యఆలోచనలు చికాకులు. నిర్వేదాని అధిగమించే దిశగా ప్రయత్నించాలి. వారము మధ్యలో లాభములు అందినప్పటికి ఆశతో వృద్ధి చేసే నేపద్యము



### మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలోప్రయాణాలు చేసేటప్పుడు స్వార్థపూరితమైన వ్యక్తుల పరిచయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సంతానమునకు విద్య సంబంధమైన విషయాల్లో అభివృద్ధి ఆశించిన ఫలితాలు పొందుతారు. శక్తి మించిన ఖర్చులు, ఉన్నత విద్యకు సంబంధించిన విషయాలలో దూర ప్రదేశాలలో అవకాశాలు విదేశాలలో ఉండే ఆత్మీయుల సహకారంతో అభివృద్ధి. ఆత్మ శక్తి పెరుగుతుంది. వారం మధ్యలో దూర ప్రయాణాలు, కమ్యూనికేషన్ విషయంలోనూ నిర్ణయాలు తీసుకునే సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మిత్రులతో, తోబుట్టువులతో వివాదాలకి దూరంగా ఉండాలి. మాట్లాడేటప్పుడు గౌరవం ఇచ్చి గౌరవం తీసుకోవాలి. నిరుద్యోగులకు, వృత్తి లో అభివృద్ధి కొరకు ప్రయత్నం చేసే వారికి నూతన అవకాశాలు లభ్యం. తీసుకుంటారు.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఏ( జ్యోతిషం గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం), పిజిడిప్లమో (జ్యోతిర్వైద్యం-గోల్డ్‌మెడల్), పిజిడిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిహెచ్.డి (జ్యోతిషం-గోల్డ్‌మెడల్)

9849250852 - 7506976164 - padma.suryapaper@gmail.com, www.padmamkuhi.com (అపాయింట్ మెంట్ ద్వారానే సంప్రదించవలెను)





మేదుషారా
విజయన్